# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 67, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం -25 - మే - 2025


## కేంద్రం, రాష్ట్రాలు టీం ఇండియాలా కలిసి పనిచేస్తే..

# ఏ లక్ష్యం అసాధ్యం కాదు

- దేశాభివృద్ధిలో అన్ని రాష్ట్రాలు భాగస్వామ్యం కావాలి
- 'అభివృద్ధిలో వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉంది
- పాలక మండలి సమావేశం థీమ్ 'వికసిత్ భారత్ కోసం వికసిత్ రాజ్యంఏ2047'
- "వికసిత్ భారత్ అనేది ప్రతి భారతీయుడి లక్ష్యం
- నీతి ఆయోగ్ లో ప్రధాని మోదీ



ఢిల్లీ: ప్రధాని మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఇందులో కీలక వ్యాఖ్యలు చేశారు ప్రధాని మోదీ. కేంద్రం, రాష్ట్రాల ప్రభుత్వాలు టీం ఇండియాలా కలిసి పని చేస్తే సాధించలేని లక్ష్యం అంటూ ఏదీ ఉండదని ఆయన అన్నారు. దేశాభివృద్ధిలో అన్ని రాష్ట్రాలు భాగస్వామ్యం కావాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'అభివృద్ధిలో వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. కేంద్రం, అన్ని రాష్ట్రాలు టీమ్ ఇండియాలా కలిసి పనిచేస్తే, ఏ లక్ష్యం అసాధ్యం కాదు. పాలక మండలి సమావేశం థీమ్ 'వికసిత్ భారత్ కోసం వికసిత్ రాజ్యంఏ2047'. "వికసిత్ భారత్ అనేది ప్రతి భారతీయుడి లక్ష్యం. ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు, భారతదేశం వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష' అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. నీతి ఆయోగ్.. అత్యున్నత సంస్థ అయిన కౌన్సిల్. ఇందులో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులు సభ్యులుగా ఉంటారు. దేశ ప్రధాని నీతి ఆయోగ్ చైర్మన్ గా వ్యవహరిస్తారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధాని సమావేశం కావడం ఇదే తొలిసారి. సాధారణంగా, పూర్తి కౌన్సిల్ సమావేశం ప్రతి సంవత్సరం జరుగుతుంది. గతేడాది జూలై 27న నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. కౌన్సిల్ మొదటి సమావేశం ఫిబ్రవరి 8, 2015న జరిగింది.





### పోలవరం డెడ్ స్టోరేజీ నుంచి ఎత్తిపోతల పథకం.. అభ్యంతరం తెలిపిన తెలంగాణ

- గోదావరి బోర్డు, పీపీఏకు తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ లేఖ
- కేంద్ర జలసంఘం అనుమతులు లేవన్న తెలంగాణ
- గోదావరి డెల్టా ప్రయోజనాలకు నష్టమని ఆందోళన



### 8 రోజుల ముందే దేశంలోకి ప్రవేశం
### కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు..

- అంచనాల కంటే ముందుగానే రుతుపవనాలు రావడం 16 ఏళ్లలో ఇదే తొలిసారి
- చివరిసారిగా 2009లో మే 23నే కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు





# కరోనా కలవరం

### అప్రమత్తమైన ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్..ప్రభుత్వాలు

భారత్‌లో ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7 కొత్త వేరియంట్ల గుర్తింపు

ఢిల్లీ, ఏపీ, కర్ణాటకలో ఆసుపత్రుల సన్నద్ధతకు ప్రభుత్వాల చర్యలు

ఆసియా దేశాల్లో జేఎన్.1 వేరియంట్‌తో అధిక వ్యాప్తి

లక్షణాలు స్వల్పమే, ఆందోళన వద్దంటున్న నిపుణులు

ఢిల్లీ: కరోనా మహమ్మారి పూర్తిగా అంతమైందని భావిస్తున్న తరుణంలో, దేశంలో మళ్లీ కేసుల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమై ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నాయి. మిగతా..2లో

### బీఆర్ఎస్ పై నిందలు.. బిల్డర్లతో దందాలు..

# ఢిల్లీ పెద్దలకు చందాలు..



### రేవంత్ పాలనపై మండిపడ్డ కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ సంపదను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి దోచిపెడుతున్నారని మాజీమంత్రి, బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటీఎంగా మారిందని అన్నారు. రేవంత్ రెడ్డి పాలన 'బీఆర్ఎస్ పై నిందలు.. బిల్డర్లతో దందాలు.. ఢిల్లీ పెద్దలకు చందాలు' అన్న చందంగా నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదు మూటల మనిషి అని ఆ పార్టీ నేతలే ఆరోపిస్తున్నారని, అది నిజమని తాజాగా తేలిందని చెప్పారు. ఢిల్లీకి మూటలు మోసి పదవులు కొనుక్కున్నాడని, పీసీసీ చీఫ్ పదవి మిగతా..2లో

# 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు..





### నీతి ఆయోగ్ భేటీలో చంద్రబాబు

వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై నివేదిక

చంద్రబాబు ప్రజంటేషన్‌లోని వివిధ అంశాలు వికసిత్ భారత్‌కు ఉపయోగపడేలా ఉన్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు

ఇతర రాష్ట్రాలు కూడా ఏపీ ప్రతిపాదనలను పరిశీలించాలి

### యాపిల్‌నేకాదు.. శాంసంగ్‌నూ టార్గెట్ చేసిన ట్రంప్
## అమెరికాలోనే ఫోన్లను తయారు చేయాలి

మరో దిగ్గజ మొబైల్ ఉత్పత్తుల సంస్థకు కూడా ట్రంప్ ఇదే తరహా హెచ్చరికలు





అమెరికాలో పరికరాలను విక్రయించే ఏ మొబైల్ తయారీ సంస్థకైనా ఈ టారిఫ్ వర్తిస్తుంది

ఇతర దేశాల్లో ఉత్పత్తి చేసినవి తీసుకొస్తే మాత్రం అది అన్యాయమైన ప్రక్రియ.

### 427 మంది రోహింగ్యాలు జలసమాధి?
## సముద్రంలో మునిగిన రెండు ఓడలు..

మయన్మార్ తీరంలో రెండు ఓడలు మునిగి ఘోర ప్రమాదం



- 427 మంది రోహింగ్యాలు మరణించినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా
- మే 9, 10 తేదీల్లో ఈ విషాద ఘటనలు
- ఇది సముద్రంలో జరిగిన అత్యంత
- దారుణమైన ఘటనగా ఐరాస ఆందోళన
- మయన్మార్‌లోని పరిస్థితుల వల్లే రోహింగ్యాల ప్రమాదకర వలసలు

## రాహుల్ గాంధీకి నాన్ బెయిలబుల్ వారెంట్

పరువునష్టం కేసులో జారీ చేసిన జార్ఖాండ్ చైబాసా కోర్టు

జూన్ 26న వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశం

2018 లో అమిత్ షాను ఉద్దేశించి రాహుల్ గాంధీ వ్యాఖ్యలు





ఎంపీ- ఎమ్మెల్యే కోర్టులో పరువునష్టం కేసు దాఖలు చేసిన బీజేపీ నేత



### తెలంగాణ రైజింగ్-2047కు
## కేంద్రం సహకారం అవసరం

- సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసి పని చేయాలని మేం ఆకాంక్షిస్తున్నాం
- దేశ పురోభివృద్ధి ప్రతి రాష్ట్రం కేంద్ర పాలిత ప్రాంతం అభివృద్ధితో ముడిపడి ఉంటుంది

ఢిల్లీ: వికసిత్ భారత్ కు అనుగుణంగా 'తెలంగాణ రైజింగ్ 2047' అనే నినాదంతో మా రాష్ట్ర కార్యచరణ పథకాన్ని సమర్పిస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. శనివారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన మిగతా..2లో

### 'సిస్టర్ స్ట్రోక్'తో కేటీఆర్ చిన్న మెదడు దెబ్బతిన్నది



- కవిత చెప్పిన ఆ దెయ్యం కేటీఆరే కావొచ్చు
- కాళేశ్వరం కమీషన్ల విషయంలో ఇప్పుడు భయమెందుకని ప్రశ్న
- కేటీఆర్‌కు గోబెల్స్ అవార్డు ఇవ్వాలంటూ వ్యంగ్యం
- అబద్ధాలతో బీఆర్ఎస్ పార్టీ మనుగడ సాగిస్తోందని ఆరోపణ
- రాహుల్, రేవంత్‌లపై విమర్శలు మానుకోవాలి

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర పంచాయతీరాజ్, మిగతా..2లో

# ఢిల్లీ పర్యటనపై
# చంద్రబాబు బ్రీఫింగ్...!

ఢిల్లీలో కేంద్రమంత్రులతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశాలు



- మీడియాకు వివరాలు తెలిపిన చంద్రబాబు
- ఏపీ సమగ్రాభివృద్ధిపై కేంద్రమంత్రులతో చర్చించినట్లు వెల్లడి
- పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్, నిధుల సమీకరణ
- రక్షణ రంగంలో ఏపీని బలోపేతం చేసే దిశగా అడుగులు

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్రమంత్రులతో కీలక సమావేశాల అనంతరం మీడియాకు వివరాలు తెలిపారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో, అమరావతిని రాజధానిగా పునర్విభజన చట్టంలో చేర్చి నోటిఫై చేయాలని కేంద్రాన్ని కోరినట్లు వెల్లడించారు. ఏపీ సమగ్రాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు.

#### గత ప్రభుత్వ తీరుపై ఆరోపణలు, పునర్నిర్మాణ యత్నాలు

2019 నుంచి 2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర విధ్వంసం జరిగిందని చంద్రబాబు ఆరోపించారు. వైకాపా హయాంలో జరిగిన నష్టం నుంచి రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టడానికి కనీసం పదేళ్ల సమయం పడుతుందని ఆయన మిగతా..2లో

# కరోనా కలవరం

## అప్రమత్తమైన ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్..ప్రభుత్వాలు



### దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమై ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నాయి. భారత్‌లో కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం (ఇన్సాకాగ్) శనివారం ప్రకటించింది. ఎన్‌బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్ నెలలో వెలుగు చూడగా, ఎల్ఎఫ్.7 వేరియంట్‌కు సంబంధించిన నాలుగు కేసులు మే నెలలో తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లో నమోదైనట్లు సంస్థ తెలిపింది. ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో కొత్తగా కరోనా కేసులు నమోదవుతున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఢిల్లీలో మూడేళ్లలో తొలిసారిగా 23 మందికి వైరస్ సోకింది. దీంతో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. అయితే, కేసులు నమోదవుతున్నప్పటికీ, వ్యాధి తీవ్రత తక్కువగానే ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ ఇటీవల వెల్లడించింది. అయినప్పటికీ, పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని, అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపింది.

అంతర్జాతీయంగా పెరుగుతున్న వ్యాప్తి

ఇటీవలి కాలంలో ఆసియా దేశాలైన హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి అధికంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి. జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే ఈ వ్యాప్తికి ప్రధాన కారణంగా అధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి ఎక్కువగా ఉందని సింగపూర్ ఆరోగ్యశాఖ ఇటీవల వెల్లడించింది. బాధితుల్లో జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, వారు నాలుగు రోజుల్లోనే కోలుకుంటున్నారని వైద్య నిపుణులు తెలియజేశారు.

ప్రభుత్వాల చర్యలు, నిపుణుల సూచనలు

ఢిల్లీలో కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్లు, వ్యాక్సిన్ల లభ్యతను సరిచూసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. వివిధ రకాల శ్వాసకోశ వైరస్ కేసుల వివరాలను నమోదు చేయాలని కూడా సూచించింది. వైరస్ వేరియంట్లలో వస్తున్న మార్పులు, ప్రజల్లో రోగనిరోధక శక్తి తగ్గడం ప్రస్తుత వ్యాప్తికి కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు.

### ఉగ్రవాద దాడుల్లో 20వేల మంది

# భారతీయుల మృతి..

### ఐక్యరాజ్యసమితిలో మరోమారు పాక్‌ను ఎండగట్టిన భారత్

ఢిల్లీ: గత నెల 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన పాశవిక ఉగ్రవాద దాడి తర్వాత తాత్కాలికంగా రద్దు చేయబడిన సింధు జలాల ఒప్పందంపై పాకిస్థాన్ "తప్పుడు సమాచారం" అందించిందని భారత్ తీవ్రంగా విమర్శించింది. పాకిస్థాన్ ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదం కారణంగా 65 ఏళ్ల నాటి ఒప్పందాన్ని నిలిపివేసినట్లు ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి, రాయబారి పర్వతనేని హరీశ్ తెలిపారు. పాక్ ప్రతినిధి ఐక్యరాజ్యసమితిలో ఈ ఒప్పంద అంశాన్ని లేవనెత్తారు. "నీరు ప్రాణం, యుద్ధ ఆయుధం కాదు" అని అన్నారు. దీంతో రాయబారి హరీశ్ ఘాటుగా స్పందించారు. 1960లో సంతకం చేసిన ఈ ఒప్పందాన్ని ఏప్రిల్ 22న పహల్గామ్ దాడిలో 26 మంది మరణించిన ఒక రోజు తర్వాత భారత్ నిలిపివేసింది. ఈ భయంకరమైన ఉగ్రదాడికి సరిహద్దు సంబంధాలు ఉన్నట్లు కనుగొన్న తర్వాత భారత ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. "ఆరున్నర దశాబ్దాలుగా భారతదేశంపై పాకిస్థాన్ మూడు యుద్ధాలు, వేలాది ఉగ్రవాద దాడులను చేయడం ద్వారా సింధు జలాల ఒప్పందం స్ఫూర్తిని ఉల్లంఘించింది. గత నాలుగు దశాబ్దాలలో ఉగ్రవాద దాడుల్లో 20,000 మందికి పైగా భారతీయులు మరణించారు. భారత్‌లో పాక్ ప్రభుత్వ ప్రాయోజిత సరిహద్దు ఉగ్రవాదం పౌరుల జీవితాలను, మత సామరస్యాన్ని, ఆర్థిక శ్రేయస్సును ప్రశ్నార్థకంగా మార్చేసింది. 2012లో జమ్మూకాశ్మీర్‌లోని తుల్బుల్ నావిగేషన్ ప్రాజెక్టుపై కూడా ఉగ్రవాదులు దాడి చేశారు. పాక్ కుట్రపూరిత చర్యలు మా ప్రాజెక్టుల భద్రతకు, పౌరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తూనే ఉన్నాయి. గత రెండు సంవత్సరాలలో అనేక సందర్భాల్లో సవరణలను చర్చించాలని భారత్ అధికారికంగా పాక్‌ను కోరింది. కానీ, దాయాది దేశం వీటిని తిరస్కరిస్తూనే ఉంది. భారతదేశం చట్టబద్ధమైన హక్కులను పూర్తిగా ఉపయోగించుకోకుండా పాకిస్థాన్ అడ్డంకి ధోరణి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా ఉన్న పాకిస్థాన్... సరిహద్దు ఉగ్రవాదానికి తన మద్దతును విశ్వసనీయంగా, పూర్తిగా ముగించే వరకు ఈ ఒప్పందం నిలిపివేయబడుతుంది" అని హరీశ్ వివరించారు. పహల్గామ్ దాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ పాశవిక దాడికి ప్రతీకారంగా భారత సైన్యం మే 7న 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించింది. పాక్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై క్షిపణి దాడులతో విరుచుకుపడింది. ఆ తరువాత పాకిస్థాన్ భారీ క్షిపణి, డ్రోన్ దాడిని ప్రారంభించింది. కానీ వాటిని భారత బలగాలు తిప్పికొట్టాయి. పాక్ దాడులకు ప్రతీకారంగా భారత దళాలు పాకిస్థాన్‌లోని వైమానిక స్థావరాలపై దాడి చేశాయి. ఈ క్రమంలో మే 10న ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో ఉద్రిక్తతలకు తెరపడింది.

## 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు..

దిల్లీ: నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు.. వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై నివేదిక ఇచ్చారు. పహల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ.. ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసిస్తూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే అంశాలను తన ప్రజంటేషన్‌లో ప్రస్తావించారు. చంద్రబాబు ప్రజంటేషన్‌లోని వివిధ అంశాలు వికసిత్ భారత్‌కు ఉపయోగపడేలా ఉన్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఏపీ ప్రతిపాదనలను పరిశీలించాలని సూచించారు. చంద్రబాబు ప్రజంటేషన్‌కు సమావేశంలో పెద్ద ఎత్తున ప్రశంసలు దక్కాయి. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజంటేషన్‌లో చంద్రబాబు వివరించారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ఏపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు వెల్లడించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్‌లో వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖను తీర్చిదిద్దనున్నట్లు సీఎం వెల్లడించారు. విశాఖకు గ్లోబల్ హంగులు అద్దేలా నాలుగు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించారు. విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా గూగుల్ ఏ1 వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్టు స్పష్టం చేశారు.

# 'సిస్టర్ స్ట్రోక్'తో కేటీఆర్ చిన్న మెదడు దెబ్బతిన్నది

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో ప్రతిస్పందించారు. కేటీఆర్ ఆరోపణలను తిప్పికొడుతూ, ఆయనపై ఘాటైన విమర్శలు చేశారు. సచివాలయంలో మీడియాతో సీతక్క మాట్లాడుతూ, "సిస్టర్ స్ట్రోక్ దెబ్బకు కేటీఆర్‌కు చిన్న మెదడు చితికిపోయింది" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కమీషన్లు తీసుకున్నప్పుడు లేని భయం, ఇప్పుడు విచారణ కమిషన్ ముందుకు రావడానికి ఎందుకని కేటీఆర్‌ను ఆమె సూటిగా ప్రశ్నించారు. గోబెల్స్ తరహా ప్రచారంలో కేటీఆర్‌ను మించిన వారు లేరని, ఆయనకు "గోబెల్స్ అవార్డు" ఇవ్వాలని ఎద్దేవా చేశారు. "అబద్ధాల పునాదుల మీదే బీఆర్ఎస్ పార్టీ నడుస్తోంది. గోబెల్స్‌ను కూడా కేటీఆర్ మించిపోయారు. కవిత చెప్పిన దెయ్యం బహుశా కేటీఆరే కావొచ్చు," అని సీతక్క వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి, అర్హత కేటీఆర్‌కు లేవని ఆమె అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయినప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉంది బీఆర్ఎస్ కాదా అని నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు పొందడం కోసమే కేటీఆర్ పదేపదే ఈడీ ప్రస్తావన తెస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే ఆయనపై కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. యుద్ధంలో ట్రంప్ అనుసరించే నీతిని మోదీ అమలు చేస్తున్నారని, అబద్ధాన్ని నిజం చేయడం కోసం కేటీఆర్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను కేటీఆర్ పూర్తిగా విస్మరించారని మంత్రి సీతక్క అన్నారు. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై అనవసరమైన, తప్పుడు విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. "మీకు నిజంగా నీతి, నిజాయితీ ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు కూలేశ్వరం అయిందో ప్రజలకు సమాధానం చెప్పండి" అని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన పత్రికకు (నేషనల్ హెరాల్డ్ ఉద్దేశించి) సహాయం చేస్తే తప్పేంటని ప్రశ్నించిన ఆమె, "గులాబీ కూలీల" రూపంలో దోచుకున్న వేల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని నిలదీశారు.

# బీఆర్ఎస్ పై నిందలు.. బిల్డర్లతో దందాలు.. ఢిల్లీ పెద్దలకు చందాలు..

మొదటి పేజి తరువాయి



ఢిల్లీకి మూటలు మోసి పదవులు కొనుక్కున్నాడని, పీసీసీ చీఫ్ పదవి కోసం రూ.50 కోట్లు చెల్లించాడని కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి గతంలో ఆరోపించారని కేటీఆర్ గుర్తుచేశారు. నేషనల్ హెరాల్డ్ వ్యవహారంలో రేవంత్ రెడ్డిపై వచ్చిన ఆరోపణలపై కేటీఆర్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ డీఎన్ఏలోనే కరప్షన్ ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. నీతి, నిజాయితీ ఉంటే రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై అవినీతి ఆరోపణలు వస్తే దర్యాప్తు పారదర్శకంగా జరగాలంటే పదవి నుంచి తప్పుకోవాలని ఇదే కాంగ్రెస్ లీడర్లు కర్ణాటకలో డిమాండ్ చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ డిమాండ్లకు స్పందించిన యడియూరప్ప అప్పట్లో తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సంచలన ఆరోపణలు చేసిందని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ గా ఉన్న సమయంలో ఆయన సూచనల మేరకే 'యంగ్ ఇండియన్' కంపెనీకి డొనేషన్లు ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెప్పారని ఈడీ వెల్లడించిందన్నారు. రేవంత్ సూచనతో, నెల రోజుల వ్యవధిలో యంగ్ ఇండియన్ కంపెనీకి రూ.80 లక్షల వరకు బదిలీ చేసినట్లు ఈడీ ఆరోపించిందన్నారు. ఈ ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరగాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దర్యాప్తు నిష్పక్షపాతంగా జరగాలంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటుకు నోటు కేసును తెలంగాణ ప్రజలు ఇంకా మర్చిపోలేదని కేటీఆర్ చెప్పారు. ఈ కేసు తర్వాత రేవంత్ రెడ్డి మారిపోయాడని తాము భావించామన్నారు. అయితే, కుక్క తోక వంకర, దానిని ఎవరూ సరిచేయలేరన్నట్లు ఆయన మారలేదని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### తెలంగాణ రైజింగ్-2047కు

# కేంద్రం సహకారం అవసరం

మొదటి పేజి తరువాయి



శనివారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడిన సీఎం.. మా ఆకాంక్షలు, దృఢ సంకల్పానికి ఈ రోడ్డు మ్యాప్ ప్రతిబింబం అన్నారు. ఇంత సాహసోపేతమైన మార్పును సాధించాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం, భాగస్వామ్యం అత్యంత అవసరం. ఈ విషయంలో సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసి పని చేయాలని మేం ఆకాంక్షిస్తున్నామని చెప్పారు. దేశంలోని అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సమగ్ర, స్థిరమైన అభివృద్ధితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశ పురోభివృద్ధి ప్రతి రాష్ట్రం కేంద్ర పాలిత ప్రాంతం అభివృద్ధితో ముడిపడి ఉంటుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆయా ప్రాంతాలకు మద్దతుగా నిలవడంతో పాటు ఆయా రాష్ట్రాల సామర్థ్యాలను ఉపయోగించుకోవడం అత్యవసరం అన్నారు. వెనుకబడిన రాష్ట్రాలకు అవసరమైన ప్రతి సహాయాన్ని అందించాలని జాతీయ వృద్ధిలో సమతుల్యత చాలా కీలకం అన్నారు. ఈ రోజు మనం చేసే చర్చలు దేశ ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై దీర్ఘకాల ప్రభావం చూపుతాయని చెప్పారు. ట్రిలియన్ డాలర్ల జీఎస్ డీపీ సాధించే రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. జాతీయ స్థాయి అంచనాల ప్రకారం ఈ లక్ష్యం 15 ఏళ్లలో సాధ్యమవుతుందని భావిస్తున్నాం. కానీ ఈ వచ్చే పదేళ్లలోనే ఈ లక్ష్యాన్ని సాధించాలనే సంకల్పంతో తెలంగాణ ఉందన్నారు. ఇది కేవలం కోరిక మాత్రమే కాదని వ్యూహాత్మక ప్రణాళిక, స్పష్టమైన దిశతో ముందుకు సాగుతున్న లక్ష్యం అన్నారు. ప్రతి ఆరేళ్లకు ఒక సారి మా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని రెట్టింపు చేసే సామర్థ్యాన్ని మేం స్థిరంగా కొనసాగించామని ఇదే ఊపుతో ప్రస్తుత దశాబ్దంలోనే మా జీఎస్ డీపీని ఐదు రెట్లు విస్తరించడంపై దృష్టి సారించామన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 లో మహిళా సాధికారత కీలకం అని అందుకే మా ప్రభుత్వం మహిళా స్వావలంబన, పెట్టుబడులు, చలనశీలత, ఆర్థికాభివృద్ధిని దన్నుగా నిలిచే పథకాలను రూపొందించామన్నారు.

# ఢిల్లీ పర్యటనపై చంద్రబాబు బ్రీఫింగ్...!

మొదటి పేజి తరువాయి

రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టడానికి కనీసం పదేళ్ల సమయం పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చామని, ఆ దిశగా అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం సుమారు రూ.1.20 లక్షల కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెట్టిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఏడాది రాష్ట్రానికి అత్యధికంగా పెట్టుబడులు ఆకర్షించగలిగామని ఆయన వెల్లడించారు.

ఇంధన రంగంలో కీలక ప్రతిపాదనలు

రాష్ట్రంలో ఇంధన రంగానికి సంబంధించి పలు ప్రతిపాదనలను కేంద్రం ముందు ఉంచినట్లు సీఎం తెలిపారు. 'పీఎం సూర్యఘర్' పథకం కింద రాష్ట్రంలోని 35 లక్షల కుటుంబాలకు సౌర విద్యుత్ అందించాలనేది తమ ఆకాంక్ష అని, ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 10 వేల కుటుంబాలకు విద్యుత్ సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. సూర్యఘర్ పథకం అమలుకు కేంద్రం పూర్తి మద్దతు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం 'ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ'ని తీసుకొచ్చిందని, ఈ విధానం ద్వారా 72 గిగావాట్ల హరిత ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని అన్నారు. ఇందుకు అవసరమైన రూ.28,346 కోట్ల విలువైన గ్రీన్ ఎనర్జీ కారిడార్‌ను మంజూరు చేయాలని కేంద్ర ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీని అభ్యర్థించగా, ఆయన సానుకూలంగా స్పందించారని చంద్రబాబు తెలిపారు. కుసుమ్ పథకం కింద 2 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం ఇప్పటికే అనుమతి ఇచ్చిందని, ఏపీ త్వరలో గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారబోతోందని ధీమా వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీ ద్వారా రాష్ట్రంలో 24 గంటలూ నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

రక్షణ రంగంలో ఏపీని బలోపేతం చేసే దిశగా అడుగులు

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ ఫలప్రదంగా జరిగిందని చంద్రబాబు తెలిపారు. "ఆపరేషన్ సిందూర్"ను విజయవంతంగా పూర్తి చేసినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు అభినందనలు తెలియజేశానన్నారు. రాష్ట్రంలో రక్షణ రంగ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు పలు క్లస్టర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించినట్లు వివరించారు. జగ్గయ్యపేట-దోలకొండ క్లస్టర్‌లో అందుబాటులో ఉన్న 6వేల ఎకరాల్లో మిసైల్ అండ్ అమ్యూనేషన్ ప్రొటెక్షన్ కేంద్రాన్ని, లేపాక్షి-మడకశిర క్లస్టర్‌లో మిలిటరీ, సివిల్ ఎయిర్ క్రాఫ్ట్, ఎలక్ట్రానిక్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు. అలాగే, విశాఖ- అనకాపల్లి క్లస్టర్‌లో నేవల్ ఎక్స్‌పర్‌మెంట్ కేంద్రాలు, కర్నూలు- ఓర్వకల్లు క్లస్టర్‌లో మిలిటరీ డ్రోన్లు, రోబోటిక్స్, అడ్వాన్స్ డిఫెన్స్ కాంపోనెంట్స్ తయారీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. తిరుపతి ఐఐటీలో డీఆర్‌డీవో ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని కోరగా, ఈ ప్రతిపాదనలన్నింటికీ కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాష్ట్రంలో సైనిక కంటోన్మెంట్ ఏర్పాటు చేయాలన్న అభ్యర్థనను పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారని చంద్రబాబు వెల్లడించారు.

### పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు, నిధుల సమీకరణ

పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ.80వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినట్లు చంద్రబాబు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించవచ్చని, సముద్రంలో వృథాగా కలిసిపోతున్న నీటిని ఈ ప్రాజెక్టు ద్వారా సద్వినియోగం చేసుకోవచ్చని వివరించారు. ఈ ప్రాజెక్టు వల్ల ఇతర రాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి అనుమతి రాగానే ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని, అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరినట్లు చంద్రబాబు వెల్లడించారు.

### 427 మంది రోహింగ్యాలు జలసమాధి?

# సముద్రంలో మునిగిన రెండు ఓడలు..

మయన్మార్ : మయన్మార్ తీర ప్రాంతంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. రోహింగ్యా శరణార్థులతో వెళ్తున్న రెండు ఓడలు మునిగిపోయాయి. ఈ ఘోర దుర్ఘటనల్లో సుమారు 427 మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని ఐక్యరాజ్య సమితి (ఐరాస) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వార్త నిజమైతే, ఇటీవలి కాలంలో సముద్రంలో జరిగిన అతి పెద్ద విషాదాల్లో ఒకటిగా ఇది నిలిచిపోతుందని ఐరాస పేర్కొంది. ఐక్యరాజ్య సమితి అందించిన ప్రాథమిక సమాచారం ప్రకారం, మే 9వ తేదీన జరిగిన మొదటి ప్రమాదంలో ఒక నౌక మునిగిపోయింది. ఇందులో ప్రయాణిస్తున్న 267 మందిలో కేవలం 66 మంది మాత్రమే ప్రాణాలతో బయటపడి ఉంటారని తెలిపింది. మిగిలిన వారు గల్లంతయ్యారు. ఆ తర్వాత మే 10వ తేదీన మరో నౌక కూడా ఇదే విధంగా ప్రమాదానికి గురైంది. ఈ రెండో నౌకలో ఉన్న వారిలో 21 మంది మాత్రమే సురక్షితంగా ఒడ్డుకు చేరారని సమాచారం. ఈ రెండు ఘటనల్లో కలిపి మొత్తం 427 మంది మరణించి ఉండవచ్చని ఐరాస అంచనా వేస్తోంది. ఈ ప్రమాదాలకు గల కచ్చితమైన కారణాలపై ఐరాసకు అనుబంధంగా పనిచేస్తున్న శరణార్థి విభాగం విశ్లేషణ జరుపుతున్నట్లు సమాచారం. మయన్మార్‌లో నివసించే రోహింగ్యాలు అనేక సంవత్సరాలుగా వివక్షకు, హింసకు గురవుతున్నారు. 2017లో మయన్మార్ సైన్యం చేపట్టిన కఠిన చర్యల కారణంగా లక్షలాది మంది రోహింగ్యాలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌కు వలస వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. అయితే, గత ఏడాది మయన్మార్‌లో సైనిక తిరుగుబాటు జరిగిన అనంతరం, రోహింగ్యాలపై దాడులు, అణచివేత మరింత పెరిగాయని వార్తలు వస్తున్నాయి. దీంతో, బంగ్లాదేశ్‌లోని శిబిరాల్లో ఇప్పటికే కిక్కిరిసిపోయిన జనాభా, అక్కడి దుర్భర పరిస్థితుల కారణంగా అనేకమంది రోహింగ్యాలు ఇతర దేశాలకు వలస వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే, వారు ఏజెంట్ల మాటలు నమ్మి, ప్రమాదకరమైన సముద్ర మార్గాల ద్వారా ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలకు చేరుకోవాలని చూస్తున్నారు. ఇలాంటి ప్రయాణాల్లోనే తరచూ ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.

# రాహుల్ గాంధీకి నాన్ బెయిలబుల్ వారెంట్

ఢిల్లీ: లోక్ సభ ప్రతిపక్ష నేత, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి జార్ఖండ్‌లోని చైబాసా ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. 2018 నాటి పరువు నష్టం దావా కేసులో ఈ వారెంట్ ఇచ్చింది. జూన్ 26న వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరుకావాలని రాహుల్ గాంధీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది.

### రాహుల్ పై కేసు ఇదే..

2018లో కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ అప్పటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాను ఉద్దేశించి కొన్ని వ్యాఖ్యలు చేశారు. "హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి కూడా బీజేపీకి అధ్యక్షుడు కాగలడు" అని రాహుల్ వాఖ్యానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యాఖ్యలు బీజేపీ కార్యకర్తలందరినీ అవమానించేలా ఉన్నాయని, పరువు నష్టం కలిగించాయని ఆరోపిస్తూ బీజేపీ నేత ప్రతాప్ కతియార్ 2018 జులై 9న చైబాసా చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (సీజేఎం) కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తదనంతర కాలంలో, జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ పరువు నష్టం కేసును 2020 ఫిబ్రవరిలో రాంచీలోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టుకు బదిలీ చేశారు. ఆ తర్వాత మళ్లీ ఈ కేసు చైబాసాలోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టుకు బదిలీ అయింది. ఈ కేసును విచారణకు స్వీకరించిన మేజిస్ట్రేట్, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేశారు.

### కోర్టుకు హాజరు కాని రాహుల్..

కోర్టు పలుమార్లు సమన్లు జారీ చేసినప్పటికీ రాహుల్ గాంధీ విచారణకు హాజరుకాలేదు. దీంతో తొలుత ఆయనపై బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. ఈ వారెంట్‌పై స్టే విధించాలని కోరుతూ రాహుల్ గాంధీ జార?ండ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను 2024 మార్చి 20న హైకోర్టు కొట్టివేసింది. అనంతరం, వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ రాహుల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా చైబాసా కోర్టు తిరస్కరించింది. తాజాగా, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించిన ప్రత్యేక న్యాయస్థానం నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ, జూన్ 26న విచారణకు హాజరుకావాలని ఆదేశించింది.

### యాపిల్‌నేకాదు.. శాంసంగ్‌నూ టార్గెట్ చేసిన ట్రంప్

# అమెరికాలోనే ఫోన్లను తయారు చేయాలి

అమెరికా: ప్రముఖ ఐఫోన్ తయారీ సంస్థ యాపిల్ కి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. అమెరికాలోనే ఫోన్లను తయారు చేయాలని చెప్పారు. లేదంటే 25శాతం సుంకాన్ని విధిస్తామంటూ తీవ్రంగా హెచ్చరించారు. అయితే, మరో దిగ్గజ మొబైల్ ఉత్పత్తుల సంస్థకు కూడా ట్రంప్ ఇదే తరహా హెచ్చరికలు చేశారు. యాపిక్ ప్రత్యర్థి, దక్షిణ కొరియాకు చెందిన దిగ్గజ మొబైల్ సంస్థ శాంసంగ్ తమ ఉత్పత్తులను అమెరికాలోనే తయారు చేయాలని స్పష్టం చేశారు. లేదంటే 25 శాతం దిగుమతి సుంకాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వైట్‌హౌస్‌లో విలేకరులతో ట్రంప్ మాట్లాడుతూ.. అమెరికాలో పరికరాలను విక్రయించే ఏ మొబైల్ తయారీ సంస్థకైనా ఈ టారిఫ్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. 'యాపిల్ ఒక్కటే కాదు.. శాంసంగ్ అయినా.. ఇంకే సంస్థ అయినా తమ ఉత్పత్తులను అమెరికాలోనే తయారు చేయాలి. అలాకాకుండా ఇతర దేశాల్లో ఉత్పత్తి చేసినవి తీసుకొస్తే మాత్రం అది అన్యాయమైన ప్రక్రియ. అమెరికాలో పరికరాలను విక్రయించే ఏ మొబైల్ తయారీ సంస్థ అయినా.. ఇక్కడ ప్లాంట్ నిర్మిస్తే ఎలాంటి టారిఫ్‌లు ఉండవు. లేదంటే 25 శాతం దిగుమతి సుంకాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని ట్రంప్ స్పష్టం చేశారు. దక్షిణ కొరియాకు చెందిన దిగ్గజ మొబైల్ సంస్థ శాంసంగ్.. అమెరికా మార్కెట్లో నంబరు 2 విక్రేతగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఈ కంపెనీ ఏటా 220 మిలియన్ ఫోన్లను విక్రయిస్తుండగా.. ఇందులో 60శాతం మొబైల్స్‌ను వియత్నాంలో ఉత్పత్తి చేస్తున్నారు. ఇక్కడి నుంచే ఎక్కువగా అమెరికాకి ఎగుమతి అవుతున్నాయి. మరోవైపు కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం.. 2024లో భారత్‌లో తయారు చేసిన మొత్తం స్మార్ట్‌ఫోన్లలో యాపిల్, శాంసంగ్ 94 శాతం వాటా కలిగి ఉన్నాయి. 2025 మార్చి త్రైమాసికంలో భారత్‌లో శాంసంగ్ మార్కెట్ వాటా 17 శాతంగా ఉంది.

### పోలవరం డెడ్ స్టోరేజీ నుంచి ఎత్తిపోతల పథకం.. అభ్యంతరం తెలిపిన తెలంగాణ

హైదరాబాద్: పోలవరం ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి నీటిని ఎత్తిపోసేందుకు ఆంధ్రప్రదేశ్ చేసిన ప్రతిపాదనలపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్ గోదావరి బోర్డుతోపాటు, పోలవరం ప్రాజెక్టు అథారిటీకి లేఖ రాశారు. ఎత్తిపోతల పనులు ఆపినట్లు ఏప్రిల్ 8న జరిగిన పీపీఏలో పోలవరం చీఫ్ ఇంజినీర్ తెలిపినా.. ఈ ఆర్థిక సంవత్సరంలోనే పోలవరం డెడ్ స్టోరేజీ నుంచి నీటిని ఎత్తిపోసేందుకు ఏపీ సిద్ధమైందని లేఖలో పేర్కొన్నారు. కేంద్ర జల సంఘం అనుమతి లేకుండా ఈ ప్రాజెక్టు చేపడుతున్నారని, దీనివల్ల గోదావరి డెల్టా వ్యవస్థ ప్రయోజనాలకు కూడా నష్టం వాటిల్లుతుందని లేఖలో పేర్కొన్నారు. ప్రధానంగా పోలవరం డెడ్ స్టోరేజీ నుంచి నీటిని ఎత్తిపోయడం సబబు కాదని అన్నారు. తెలంగాణ చేపడుతున్న ప్రతి ప్రాజెక్టుకూ నీటి లభ్యత లేదంటూ ఏపీ ప్రభుత్వం అభ్యంతరం చెబుతోందని, మరోవైపు ఆంధ్రప్రదేశ్ మాత్రం డెడ్ స్టోరేజీ నుంచి కొత్తగా ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించడం సబబు కాదని అనిల్‌కుమార్ లేఖలో పేర్కొన్నారు. డెడ్ స్టోరేజీ నుంచి ఎత్తిపోతల చేపట్టడం సీడబ్ల్యూసీ అనుమతులకు విరుద్ధమని తెలంగాణ వాదిస్తోంది. సీడబ్ల్యూసీ వెంటనే జోక్యం చేసుకొని ఏపీని అడ్డుకోవాలని అనిల్‌కుమార్ కోరారు. పోలవరం నుంచి ఎత్తిపోతల చేపట్టకుండా చూడాలని కోరారు. పోలవరం ప్రాజెక్టుకు గతంలో కేంద్ర జల సంఘం ఇచ్చిన అనుమతులకు కూడా ఇది విరుద్ధంగా ఉందని ఆయన లేఖలో పేర్కొన్నారు. తక్షణమే గోదావరి నదీ యాజమాన్య బోర్డుతోపాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ జోక్యం చేసుకొని ఈ ప్రాజెక్టుపై ఏపీ ముందుకు వెళ్లకుండా నిలువరించాలని కోరారు.

### 8 రోజుల ముందే

# దేశంలోకి ప్రవేశం

## కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు..



ఢిల్లీ: భారత వాతావరణ విభాగం (ఐఎండీ) దేశ ప్రజలకు చల్లని కబురు అందించింది. దేశంలో వ్యవసాయానికి ఊతమిచ్చే నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. ఈ ఏడాది సాధారణం కంటే ఎనిమిది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించినట్టు ఐఎండీ వెల్లడించింది. మరో రెండు మూడు రోజుల్లో ఏపీలోకి ప్రవేశించే అవకాశం ఉంది. వీటి ప్రభావంతో జూన్ రెండో వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదిలాఉంటే.. అంచనాల కంటే ముందుగానే రుతుపవనాలు రావడం 16 ఏళ్లలో ఇదే మొదటిసారి. చివరిసారిగా 2009లో మే 23నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. గతేడాది రుతుపవనాలు మే 30న వచ్చాయి. కానీ, ఈ ఏడాది ఆరు రోజులు ముందుగానే వచ్చేశాయి. కాగా, 2023లో వారం రోజులు ఆలస్యంగా జూన్ 8న నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాయి. అలాగే 2022లో మే 29న, 2021లో జూన్ 3న, 2020లో జూన్ 1న నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. ఇక, ఈసారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

### అరేబియా మహాసముద్రంలో అల్పపీడనం

అరేబియా మహాసముద్రంలో దక్షిణ కొంకణ్ తీరానికి సమీపంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. ఇది గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో తూర్పువైపు కదులుతోంది. మరికొన్ని గంటల్లో ఇది రత్నగిరి, దపోలి మధ్య దక్షిణ కొంకణ్ తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీని ప్రభావంతో పశ్చిమ తీరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నెల 27న పశ్చిమ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుండటంతో తెలంగాణలో నాలుగు రోజులు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, ములుగు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేసింది. ఆయా జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశపరీక్షకి అర్హత సాధించిన సన్ రైజ్ స్కూల్ విద్యార్థిని



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశపరీక్షకి అర్హత సాధించిన సన్ రైజ్ స్కూల్ విద్యార్థిని ఏనుగుల ధనశ్రీ ని అభినందించి సన్మానించిన బీర్కూర్ మండల ఎంఈఓ వెంకన్న . ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లెల రాజశేఖర్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రజిత, సల్మాన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ బీర్కూరు మండలం వైస్ చైర్మన్ గా షేక్ ఫిరోజ్.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):జాతీయ మానవ హక్కుల కమిటీ కామారెడ్డి జిల్లా చైర్మన్ విజయభాస్కరరావు గారి ఆధ్వర్యంలో మండల చైర్మన్ సాయి కళ్యాణ్ గారుఈరోజు జాతీయ మానవుల కమిటీ బీర్కూరు మండల వైస్ చైర్మన్గా షేక్ ఫిరోజ్ గారిని నియమించడం జరిగింది ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలపడం జరిగింది

## ఉపాధ్యాయులకు 5 రోజుల శిక్షణ కార్యక్రమం




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):మౌలిక భాషా గణిత సామర్థ్యాల కెపాసిటీ బిల్డింగ్ పైన ఈనెల 20 నుంచి 24 వరకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం కేజీబీవీ బీర్కూర్లో నిర్వహించబడింది. ఈ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో తెలుగు, ఇంగ్లీష్, గణితము, పరిసరాల విజ్ఞానం పైన పిల్లలకు అర్థమయ్యే రీతిలో కృత్యాధార పద్ధతిలో జైఫుల్ లర్నింగ్ ఏ విధంగా చేయాలో చర్చించడం జరిగింది. విద్యార్థులను కనీస సామర్థ్యాలు ,తరగతి సామర్థ్యాలు పెంచడానికి ఉపాధ్యాయులు చేయవలసినటువంటి బోధనా పద్ధతులు చర్చించడం జరిగింది. గ్రంథాలయం, ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశాలు, స్కూల్ లీడర్షిప్ క్వాలిటీస్, పాఠశాల రికార్డుల నిర్వహణ గురించి కూడా ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది. ఐ సి టి, ఐఎఫ్పి టెక్నాలజీని ఉపాధ్యాయ బోధన పద్ధతుల్లో అన్వయించుకోవాలని చెప్పడం జరిగింది,శిక్షణ ముగింపు సందర్భంగా మండల విద్యాధికారి వెంకన్న గారు ఇక్కడ నేర్చుకున్న విషయాలను క్షేత్రస్థాయిలో పాఠశాలల్లో అమలపర్చవలసిందిగా ఉపాధ్యాయులను కోరడం జరిగింది. ఈ ఐదు రోజుల శిక్షణలో యాక్టివ్ పార్టిసిపెంట్స్ గా నిలిచిన భీంరావు సార్ ,ఫణిశ్రీ మేడంగారులను అదేవిధంగా ఆర్పీలను సన్మానించడం జరిగిందిఐదు రోజుల కార్యక్రమం మండల విద్యాధికారి వెంకన్న గారు రిసోర్స్ పర్సన్స్ నాగరాజు సాయికుమార్ మహేష్ సత్య శంకర్ గంగన్న శ్రీధర్ భార్గవ్ వినోద్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బాల్యవివాహాల నివారణపై అవగాహన చైతన్యం




శుభోదయం న్యూస్, సంగెం :మండలం లోని పలు తండాలలో నర్తనశాలలా మారిన మైదానాలు, చప్పుడు చేస్తూ వినిపించిన జానపద పాటలు, కళాకారుల శబ్దంతో దద్దరిల్లిన వాతావరణం. ఇదే నేపథ్యంగా తరుణి సంస్థ ఆధ్వర్యంలో ఐదు తండాల్లో నిర్వహించిన కళాజాత కార్యక్రమం సాగింది. చిన్న వయస్సులో పెళ్లి వల్ల కలిగే నష్టాలపై గ్రామీణులకు చైతన్యం కలిగించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది.ఐదు రోజులు ఐదు తండాలు ఒకే సందేశంతొట్ల తండా, సొమ్ల తండా, వాలు నాయక్ తండా, రామచంద్రు తండా, బిక్కోజి నాయక్ తండాల్లో ప్రతి రోజు సాయంత్రం ఈ కళాజాత కార్యక్రమం జనసందోహాల మధ్య ఘనంగా జరిగింది. ప్రతి ప్రదర్శనలో బాల్యవివాహాల వల్ల బాలికలు ఎదుర్కొనే సమస్యలు నాటకాల రూపంలో ప్రజల మదిలో తళుక్కుమన్నాయి.ఆట పాటల మాధ్యమంగా మాధుర్య సందేశంసాంప్రదాయిక జానపద గీతాలు, సంభాషణలతో మేళవించి, ప్రజలకు అర్థమయ్యే భాషలో నిర్వహించిన నాటకాలు చలించిపోయేలా ఉన్నాయి. “పాలేరు తల్లి పాలు పుచ్చుకునే వయసులో పిల్లలను పెళ్లిపీటలెక్కించకూడదు” అనే సందేశం ప్రతి ప్రేక్షకుడి హృదయంలో ఒదిగిపోయింది.ప్రజల స్పందన మార్పు వైపు అడుగుకళాజాతా ముగిశాక జరిగిన చర్చలలో పెద్దలు, యువత, తల్లిదండ్రులు బాలికల భవిష్యత్తుపై చింతిస్తూ చదువు ముఖ్యం అని గుర్తించారు. కొన్ని తండాలలో తల్లిదండ్రులే స్వయంగా “ఇంకెవ్వరూ మా పిల్లల్ని చిన్న వయసులో పెళ్లి చేయం” అని హామీ ఇచ్చారు.కలసికట్టుగా విజయవంతంఈ చైతన్య యాత్ర విజయవంతం కావడంలో స్థానికుల సహకారం కీలకమైంది. మహిళా సంఘాలు, యువత సంఘాలు, ప్రజాప్రతినిధులు, కలిసి పనిచేయడంతో ఈ కార్యక్రమం ప్రజల మదిలో నిలిచిపోయింది.వినోదంలో చైతన్యం మార్పుకు నాందికళాజాతా కేవలం వినోదానికి పరిమితం కాకుండా, భావోద్వేగాన్ని చొప్పించి చర్చలకు, చర్యలకు దారి తీసింది.భావోద్వేగ స్పందన: చిన్నారుల నటనతో ప్రేక్షకుల కన్నీళ్లు కార్చాయి.చర్చలు చైతన్యం: పెద్దలు, యువత కలిసి బాలికల చదువుపై చర్చలు జరిపారు.తరుణి సంస్థకు ప్రజల ప్రశంసలుసాంప్రదాయిక కళలకు ఆధునిక దృక్కోణాన్ని జోడించి, సామాజిక మార్పుకు నాంది పలికిన తరుణి సంస్థను ప్రజలు హృదయపూర్వకంగా అభినందించారు. “ఇలాంటి కార్యక్రమాలు మా గ్రామాల్లో ఇంకా జరుగాలనే మా ఆకాంక్ష” అని పలువురు పేర్కొన్నారు.తండాలలో కళాజాతా రూపంలో ప్రారంభమైన ఈ చైతన్య ప్రస్థానం, బాల్యవివాహాల రూపంలో చీకటిని తొలగించి, బాలికల భవిష్యత్‌కు వెలుగుల బాటలు చూపే దీపశిఖగా నిలిచింది.

## అమర సైనిక వీర జవానులకు కొవ్వొత్తుల నివాళి



మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి - జి నరహరి (శుభోదయం న్యూస్) : భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా అమరులైన భారత్ సైనిక వీర జవాన్లకు శనివారం లాలాపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం వద్ద స్థానికులు పిల్లలు పెద్దలు మహిళలు కొవ్వొత్తుల నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సహారా స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ ప్రెసిడెంట్ గంధమాల నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ



కాశ్మీర్ పహల్గామ్ లో అమాయకులైన పర్యాటకులపై పాక్ ఉగ్రవాదులు చేసిన కాల్పులను యావత్ భారత దేశం అంతట ఆ దాడిని ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మన భారతీయ స్త్రీల నుదుటి సింధూరాన్ని తుడ్చివేయాలని ప్రయత్నించిన ఉగ్రవాదులకు భారత్ ఆపరేషన్ సింధూర్ రూపంలో పాకిస్తాన్ కు దీటైన సమాధానం చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కుల కొమరయ్య వేణు ప్రసాద్ బాలామణి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టింకు గౌడ్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్) మే 24: మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిరి టింకు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, సతీష్ గౌడ్, శివాజీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్లో నీటి సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తాం



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),మే 24: కంటోన్మెంట్లో నీటి సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మదా మల్లికార్జున అన్నారు. శనివారం కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం నర్మదా మల్లికార్జున్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కంటోన్మెంట్లో ప్రజల తాగునీటి సమస్యకు ఎమ్మెల్యే చేస్తున్న కృషిని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా అన్ని విధాల ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తుందని, ప్రజల అవసరాలకు రక్షణ శాఖ ఆధీనంలో ఉండే భూములను కూడా ఇస్తామని స్పష్టం చేశారు.

## కంటోన్మెంట్ లో నీటి సరఫరాకు ప్రభుత్వం కృషి



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్) మే 24:కంటోన్మెంట్ లో ఎమ్మెల్యే శ్రీగణేష్ చరిత్ర సృష్టిస్తున్నారు. ఎమ్మెల్యే చొరవతో నిన్న 23.5 కోట్ల తో ధోబీఘాట్ లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎంవోయు జరగగా, గతంలో ఎన్నడూ జరగని విధంగా కంటోన్మెంట్ నీటి సమస్య తీర్చడానికి నేడు ( హెచ్ ఎమ్ డబ్ల్యూ ఎస్ ఎస్ బి) ఎండి అశోక్ రెడ్డి, కంటోన్మెంట్ సిఈవో మధుకర్ నాయక్ లతో పాటు సంబంధిత అధికారులందరితో సమన్వయ సమావేశం నిర్వహించి సమస్యలపై చర్చించారు. కంటోన్మెంట్ బోర్డు ప్రజల నీటి సమస్య తీర్చడం కోసం ఎమ్మెల్యే శ్రీగణేష్ నిరంతరం శ్రమిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశం అయిన సందర్భంగా కంటోన్మెంట్ లోని పలు సమస్యలతో పాటు నీటి సమస్యను కూడా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి తో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ రోజు కంటోన్మెండ్ బోర్డు కార్యాలయంలో హైదరాబాద్ హైదరాబాద్ వాటర్ వర్క్స్ కు సంబంధించిన అధికారులు, కంటోన్మెంట్ బోర్డు వాటర్ వర్క్స్ అధికారులు సమావేశమై ప్రభుత్వం అధనంగా సరఫరా చేయనున్న 1 ఎంజిడి వాటర్ ను ఎలా నిల్వ చేయాలి, ఎలా సరఫరా చేయాలి అన్న అంశంపై కూలంకషంగా చర్చించారు. కంటోన్మెంట్ లో నీటిని నిల్వ చేసుకోవడానికి కావలసిన వసతులు పూర్తి స్థాయిలో లేనందున, స్థలం కేటాయిస్తే ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లు, పంప్ హౌజ్ లు అవసరమైతే రిజర్వాయర్ కూడా నిర్మించడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని ఎమ్మెల్యే తెలియచేశారు.కంటోన్మెంట్ బోర్డు నిధులతోనే అభివృద్ధి సాధ్యం కాదని, గతంలో ఉన్న ప్రభుత్వాలు, కంటోన్మెంట్ బోర్డుకు మధ్య సమన్వయం లేక సాకులు చెబుతూ అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే విమర్శించారు. కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం ముఖ్యం కాబట్టి ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కంటోన్మెంట్ లో మౌలిక సదుపాయాలను కల్పించడానికి సుముఖంగా ఉన్నారని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు అందచేస్తే అన్ని రకాలుగా సహకరిస్తానని హామి ఇచ్చారని ఎమ్మెల్యే అన్నారు. కేవలం సమస్యకు తాత్కాలిక పరిష్కారం చూపడం కాకుండా భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని కంటోన్మెంట్ నీటి సమస్య తలెత్తకుండా ప్లానింగ్ చేయడం జరుగుతుందని, కంటోన్మెంట్ సమస్యలు పరిష్కరించడానికి చొరవ తీసుకున్న సిఈవో మధుకర్ నాయక్ మరియు వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అలాగే నియోజక వర్గ అభివృద్ధి మీద ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీటింగ్ లో ఎమ్మెల్యే శ్రీగణేష్ తో పాటు హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి, సిజిఎం బ్రజేష్, జిఎం లు రాజశేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వినోద్, కంటోన్మెంట్ సిఈవో ముధుకర్ నాయక్, కంటోన్మెంట్ వాటర్ వర్క్స్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ శ్రీమతి భానుక నర్మద పాల్గొన్నారు.

## కూకట్పల్లి నూతన ఏసీపీ ని కలిసిన ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), మే 24: కూకట్పల్లి నూతన ఏసీపీగా ఇటీవల భాధ్యతలు చేపట్టిన రవి కిరణ్ రెడ్డిని ఏసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు, కర్కనాగరాజు ఆధ్వర్యంలో వారికి శాలువాతో సత్కరించి పూల బోకె తో శుభాకాంక్షలు తెలియజేసారు.ఏసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ముక్కుసూటిగా పనిచేస్తానని అందరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.యన్.టి.యు.సి నాయకులు జగన్, పాషా, రమేష్ పాటిల్,కర్క మహేష్, జక్కుల అశోక్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## పరకాల నియోజకవర్గంలో 17వ డివిజన్ గాడేపల్లిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన కార్పొరేటర్



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి గాడేపల్లి లో స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పారిశుద్ధ కార్మికులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.డ్రైనేజిల్లో నీరు చెత్త నిల్వకుండా ఎప్పటికప్పుడు వెళ్లే విధంగా మరియు రోడ్డు పై చెత్త చెదారం లేకుండా పరిశుభ్రపరచాలని సంబంధిత జవాన్ కు సూచిస్తూ వాటర్ విద్యుత్ ఇతర సమస్యలు ఏమైనా ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమలో గ్రామ పార్టీ అధ్యక్షలు జనుపాల రాం బాబు,ప్రధాన కార్యదర్శి పసునూరి వీరస్వామి,బట్టమేకల సమ్మయ్య, పసునూరి రమేష్,గొంగల్ల సునిల్,జనుపాల హరీష్,అభిషేక్,సాయి చందు,మున్సిపల్ జవాన్ రాజేష్. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు తదితర పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## భీమలింగం కల్వర్టు రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రం నుండి సుంకిశాల కాటేపల్లి రోడ్డులోని భీమలింగం మూసి కాల్వ కల్వర్టు రోడ్డు పనులను జూన్ మొదటి వారంలో పూర్తిచేసి వర్షాకాలం ఖరీఫ్ సీజన్ పంటకు రైతులకు సాగునీరు విడుదల చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా నాయకులు బంధారపు రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అధికారులు స్పందించి వెంటనే భీమలింగం మూసి కాల్వ కల్వర్టు రోడ్డు పనులను పూర్తి చేయించి ఖరీఫ్ పంటకు సాగునీరు విడుదల చేయాలని కోరారు జూన్ మొదటి వారంలో చేయనిచో వేలాది మంది రైతులతో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

## ఆర్టీసీ బస్టాండ్ లలో మెరుగైన వసతులు కల్పించండి: జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): జిల్లా పరిధిలోని 7 ఆర్టీసీ బస్టాండ్ లలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి డిపో మేనేజర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బస్టాండ్లలో వసతుల కల్పనపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఏడు బస్టాండ్ లలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిపో మేనేజర్లను ఆదేశించారు. ప్రతిరోజూ దాదాపు 1, 20,000 వేల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తుంటారని బస్టాండ్ లలో అందుకు తగ్గ వసతులను ఏర్పాటు చేయాలని డి.పి.టి.ఓ , డిమ్స్ లను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ బస్టాండ్ లో త్రాగు నీటి సౌకర్యం, పరిశుభ్రమైన టాయిలెట్స్ సౌకర్యం తదితర స మెరుగైన సదుపాయాలను కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్ద బస్టాండ్లలో వాటర్ బబుల్స్ అవసరానికి తగినట్లు అధిక ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బస్టాండ్ ఆవరణను పరిశుభ్రంగా వుంచాలని డిపో మేనేజర్లను సూచించారు. బస్టాండ్ లలో నిరుపయోగంగా ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి అందుకు తగ్గ మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో నంద్యాల ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రజియా సుల్తానా, డిపో అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గులైన్ జనసేన కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం.



నంద్యాల రిపోర్టర్ / మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల పట్టణంలోని బొగ్గు లైన్ జనసేన కార్యాలయంలో మే 25వతేది ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జనసేన నాయకులు సుధా మోహన్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ వైద్య శిబిరంలో డాక్టర్ క్రాంతి కిరణ్, శ్రీకాంత్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో ప్రాథమిక పరీక్షలతో పాటు ఉచితంగా మందులను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, మారుతి హాస్పిటల్ చైర్మన్ మారుతి కుమార్ కు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి నంద్యాల పట్టణ, గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆస్తి పన్ను పెనాల్టీ లేకుండా జూన్ 30 వరకు గడువు
## రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ




గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): ప్రస్తుత ఆర్థిక స%శీ%వత్సరానికి (2025-26) సంబందించిన ఆస్తి పన్ను పెనాల్టీ లేకుండా చెల్లించడానికి జూన్ 30, 2025 వరకు మాత్రమే గడువు ఉన్నందున పన్నుచెల్లింపుదారులు త్వరపడాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఇంటింటికీ ఆస్తి పన్నుల డిమాండ్ నోటీసుల పంపిణీ ప్రక్రియ మరో మూడు రోజుల్లో ముగియనుందని అన్నారు. డిమాండ్ నోటీస్ రాకున్నప్పటికీ ఆన్ లైన్ లో లేదా నగర పాలక సంస్థ కార్యాలయ కౌంటర్ లో లేదా ప్రభుత్వ మీ సేవా కేంద్రాల్లో లేదా, ఇంటి ముందుకు వచ్చే వార్డు అధికారుల వద్ద పన్ను చెల్లించవచ్చని తెలిపారు. జూన్ 30, 2025 తరువాత ప్రతినెలా ఆస్తి పన్ను మొత్తం పై రెండు శాతం పెనాల్టీ విధించడం జరుగుతుందని తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ప్రభుత్వ, ప్రభుత్వేతర ఆస్తులు 51,014 ఉండగా 15, 176 ఆస్తులకు సంబందించి పన్ను ఇప్పటివరకు చెల్లించారని తెలిపారు. మిగిలిన 35, 838 పన్ను చెల్లింపుదారులు కూడా వెంటనే ఆస్తి పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఘనంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ జన్మదిన వేడుకలు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) మే- 24: తెలంగాణ పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భూషణవేన సురేష్ గౌడ్ ఆద్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జెండా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్. రాజయ్య, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్ సురేష్ గౌడ్ తో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో పీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ ఆద్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు ఫోన్ల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ గౌడ్, బూతగడ్డ సంపత్, బండారి సునీల్ గౌడ్, ఫయాజ్, జయప్రకాష్, రేగుంట సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామగుండం నియోజకవర్గం
## బి ఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం
# బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) : రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం అదివారం ఉదయం 10:30 గంటలకు మార్కండేయకాలనీ లోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఎర్పాటు చేసినట్లు రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. రామగుండం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు.మాజీ కౌన్సిలర్లు.మాజీ జడ్పీటీసీ లు మాజీ ఎంపీపీ లు,మాజీ సర్పంచులు, మాజీ ఎం.పి.టీ.సీ.లు, మాజీ ఉప సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, సొసైటీ చైర్మన్ లు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు,బిఆర్ఎస్ డివిజన్, గ్రామ కమిటీ అధ్యక్షులు సభ్యులు, బి ఆర్ఎస్ పార్టీ డివిజన్ గ్రామ కమిటీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు.పట్టణ మండల కమిటీ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, టీబీజీకేఎస్ నాయకులు మీడియా మిత్రులు మరియు కార్యకర్తలు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

## అంగరంగ వైభవంగా శ్రీ మేళ్లచెర్ల చెన్నగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం






సంస్థాన్ నారాయణపురం మే 24 (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో శ్రీ మేళ్లచెర్ల చెన్నగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించబడింది ఈ యొక్క కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, కంకణాల కూడా మాజీ సర్పంచ్ సరిపెల్లి సైలజ సత్యనారాయణ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, ఈద శంకరయ్య, కొండ నవీన్, ఈసం శివకుమార్, బానోత్ కిరణ్, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలి :
# మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి



సంస్థాన్ నారాయణపురం, మే 24 (శుభోదయం న్యూస్): కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న ఆరు గ్యారెంటీలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో గందరగోళం నెలకొన్నదని సంస్థాన్ నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక షరతులు పెట్టి అర్హుల జాబితాను క్రమంగా తగ్గిస్తుందని వారన్నారు.ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం కల్పించాలన్నారు. రాజకీయ పార్టీల తోటి సంబంధం లేకుండా ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇందిరమ్మ కమిటీలను నియమించిన విషయం మనందరికీ తెలిసిందే. ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్థాయిలో అధికారులతో చర్చించి పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలని వారన్నారు. మన పార్టీ వాడా,కాదా అని ఆలోచన చేస్తూ ఇండ్లు మంజూరు చేస్తున్నారని ఏకపక్షంగా ఎంపిక చేసే పద్ధతిని మార్చుకోవాలన్నారు. గ్రామంలో ఎవరైతే ఇండ్లు లేని నిరుపేదలున్నారో వారందరికీ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ అధికారులపై విశ్వాసం ఉందని నిజమైన అర్హులకే ఇల్లు మంజూరు అవుతుందనే నమ్మకం ఉన్నదనే విషయాన్ని వారు గుర్తు చేశారు. గ్రామస్థాయిలో ఇందిరమ్మ కమిటీ పేర్లు గోప్యమే, అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో చర్చించిన సమావేశాలు గోప్యమే, అధికారికంగా బహిరంగంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులతో అధికారులు సమావేశం నిర్వహించి చర్చించిన దాఖలాలయితే కనబడటం లేదు. అధికార పార్టీ నేతల చుట్టూ తిరిగితేనే ఇందిరమ్మ ఇండ్లు వస్తాయనే విధానం, గ్రామాల్లో ప్రజల్లో చర్చ జరుగుతున్న విషయం అధికారులు గమనించాలి.నిజమైన అర్హులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తేలేదని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంపిక ప్రక్రియలో జరిగిన అవకతవకలపై పోరాటానికి సైతం సిద్ధమని వారన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు. అద్దె ఇళ్లలో ,ఇల్లు లేక నిలువ నీడ లేక అవస్థలు పడుతున్న నిజమైన అర్హులకు అన్యాయం జరిగితే ఎంత వరదాకైనా పోరాటనికి సిద్ధమని వారికి మా పార్టీ పరంగా అండగా ఉంటామని అన్నారు. అధికార పార్టీ నాయకులు పలుకుబడిని ఉపయోగించి ప్రభుత్వం నుంచి గ్రామానికి మరిన్ని ఇండ్లు తీసుకొచ్చే ప్రయత్నం చేయాలే తప్ప, గ్రామంలోని నిజమైన అర్హుల సంఖ్యను క్రమంగా తగ్గించే ప్రయత్నం చేయొద్దనే విషయాన్ని గుర్తు చేశారు. మా పార్టీ, మీ పార్టీ అనే ఆలోచన ధోరణి లేకుండా ఇల్లు ఉన్నదా లేదా అనే విషయాన్ని గుర్తించి సర్వే నిర్వహించి ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు.ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగకుంటే ప్రభుత్వ కార్యాలయాల ముందు నిజమైన అర్హులతో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా గ్రామస్తుల సమక్షంలో గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన వారి జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయానికి అతికించాలన్నారు. నిజమైన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరయ్యే వరకు మీ పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు భరోసా కల్పించారు.

## టీపీసీసీ అధ్యక్షులు
## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు....
## ఘనంగా జరిపిన వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి స్వర్ణ




పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్):హనుమకొండ లోని, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ గౌడ్ జన్మదినం




సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ కాలనీలో విద్యుత్ ను పునరుద్ధరించినందుకు సిబ్బందికి ధన్యవాదాలు



**గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్)శనివారం మధ్యాహ్నం మార్కండేయ కాలనీ మెయిన్ రోడ్ లో ఉన్న రామాంజనేయ బార్ ని కూల్చి వేస్తున్న సందర్భంలో దాదాపు 5 కరెంటు స్తంభాలు నీలమట్టం అయినందున అందువల్ల మార్కండేయ కాలనీ మెయిన్ రోడ్డు మరియు మా సురేంద్ర నెహ్రూ హాస్పిటల్ లైన్ లో గల దాదాపు 80 కుటుంబాలకు కరెంటు సప్లై నిలిచిపోయింది అందుకు స్థానిక కరెంట్ డిపార్ట్మెంట్ ఏడి వెంకటేశ్వర్లు గారిని కరెంటు సప్లై గురించి అడిగిన వెంటనే స్పందించి వారు సిబ్బందిని పంపించి తాత్కాలికంగా దాదాపు 35 కుటుంబాలకు కరెంట్ సప్లై అందించడం జరిగింది . ఇందులో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ సంపత్, లైన్మెన్ నర్సింగ్, ప్రశాంత్, అసిస్టెంట్ లైన్మెన్ మధు, తాజ్ మరియు ఇతర సిబ్బంది రాత్రి అయినా కూడా చాలా కష్టపడి మాకు సప్లై అందించినందుకు మా యొక్క కాలనీ వాసుల తరపున వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.**

# ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా ఆలోచించి సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలను రాష్ట్రవ్యాప్తంగా మూసివేయాలని ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ యొక్క నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అని కోరారు.

## సేవలకు సత్కారం
## - రెంటచింతల విద్యుత్ సిబ్బందికి
# అచీవ్ మెంట్ అవార్డులు ప్రదానం



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): ఏపీసీపీడీసీఎల్ మాచర్ల డివిజన్ పరిధిలో ఆపరేషన్ విభాగంలో విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందించిందించిన పలువురి సిబ్బందికి శనివారం నాగార్జునసాగర్ విద్యుత్ సబ్ స్టేషన్ లో పల్నాడు జిల్లా శాఖ ఉన్నతాధికారులు మాచర్ల డివిజన్ సమీక్షా సమావేశం నిర్వహించి ఉత్తమ సేవా పురస్కార ప్రదానం చేశారు. ఈ నేపథ్యంలో రెంటచింతల విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బంది గత ఏప్రిల్ నెలలో విద్యుత్ బిల్లుల వసూళ్లలో 100 శాతం, వినియోగదారులకు నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించటంలో వారి సేవలకు గుర్తించి అచీవ్ మెంట్ అవార్డులను పల్నాడు జిల్లా సూపరింటెండింగ్(ఆపరేషన్ సర్కిల్) పి. విజయకుమార్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ అంకితంభావంతో విధులు నిర్వర్తిస్తూ సంస్థకు మంచి పేరు ప్రతిష్ఠలు వచ్చేలా సిబ్బంది కృషి చేయాలని కోరారు. ప్రశంసా పత్రం, అవార్డులు అందుకున్న వారిలో స్థానిక విద్యుత్ ఏఈ షేక్ మస్తాన్ వలీ, లైన్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాసాచారి, లైన్ మెన్ టి శ్రీనివాసరావు, జూనియర్ లైన్ మెన్ షరీఫ్ ఉన్నారు.

## రెంటచింతలకు స్పెషల్ గ్రేడ్ పంచాయతీ హెూదా
## - గ్రామపంచాయతీ వ్యవస్థలో శుభపరిణామం




రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పంచాయతీ వ్యవస్థను పటిష్ఠపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణల ఫలితంగా, గ్రామపంచాయతీల హెూదాలో మార్పుల ఫలితంగా రెంటచింతలకు స్పెషల్ గ్రేడ్ పంచాయతీ హెూదా నిర్ణయం జరిగింది. పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు చేస్తూ పంచాయతీల ప్రక్షాళనకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో రెంటచింతల ఇక స్పెషల్ గ్రేడ్ పంచాయితీగా రూపు దాల్చనుంది. రాష్ట్రంలో పంచాయతీలకు స్పెషల్ గ్రేడ్ హెూదా కల్పించడం ఇదే తొలిసారి. పదివేలకు పైగా జనాభా, ఏడాదికి రూ. కోటి ఆదాయం ఉండే పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ పంచాయితీలుగా విభజిస్తూ కూటమి ప్రభుత్వం పూర్వకాలం నుంచి ఉన్న గ్రేడ్ వ్యవస్థల్లో అనేక మార్పులు చేస్తూ పంచాయతీరాజ్ స్పెషల్ గ్రేడ్ పంచాయితీగా ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల ప్రతి పంచాయతీకి డిప్యూటీ ఎంపీడీవో హెూదాతో ఒక అధికారి ఉండటంతో తద్వారా పాలన మెరుగుపడే అవకాశం ఉంది. ఇది గ్రామపంచాయతీ వ్యవస్థకు చాలా శుభపరిణామం. అటు నగర పంచాయతీలకు ఇటు గ్రామ పంచాయతీలకు నడుమ ఉండే స్పెషల్ గ్రేడ్ పంచాయితీలకు ఈ మార్పు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. జనాభా అధికంగా ఉండే ఆయా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఇతర పరిపాలన సౌలభ్యం కోసం తీసుకుంటున్న ఈ నిర్ణయం ప్రజల ప్రశంసలు అందుకోనుంది.

## నేడు శ్రీ ప్రసన్నాంజనేయ
## స్వామి వారి జయంతి తిరుణాల మహెూత్సవం




పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరం రహదారిలోని క్రాస్ రోడ్డు సమీపాన ఉన్న ఆకు రాజు పల్లి (కొత్తపాలెం గ్రామం) శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి జయంతి తిరుణాల మహెూత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరగనున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు... స్వామి వారి ఆలయం పక్కనే ఉన్న కళ్యాణ మండపం ఆవరణలో భక్తుల సౌకర్యార్థం హైదరాబాదుకు చెందిన కందుల శ్రీనివాసరావు (పుల్లయ్య మాస్టారు అబ్బాయి మాచవరం మండలం కొత్త గణేషన్ పాడు) షెడ్డు నిర్మాణం కొరకు ఏడు లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించారు ఈ నెల 31వ తేదీన షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని అభివృద్ధి కమిటీ వారు తెలిపారు ఏపీ హైలెట్స్ ఆంజనేయులు

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



గుంతకల్లు ప్రతినిధి - రామాంజనేయులు, మే 25 (శుభోదయం న్యూస్): విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాల డైరెక్టర్ పి .గోపాల్ పిలుపునిచ్చారు. శనివారం బీకాం కంప్యూటర్ చివరి సంవత్సరం విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టర్ పాల్గొని ప్రసంగించారు .నేటి సమాజంలో విద్యతోనే గుర్తింపు ,హోదా లభిస్తుందని ఆయన తెలిపారు. చదువుకునే రోజుల్లోనే విద్యార్థులు తమ జీవితాలను ఎలా తీర్చిదిద్దుకోవాలో ఆలోచించి అందుకు తగినట్లు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. విద్యార్థులు ఉన్నతంగా రాణించినప్పుడే తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు వస్తుందన్నారు. భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కళాశాల వదిలి వెళ్ళిన తర్వాత వారు ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని ఆయన తెలిపారు. సీనియర్లు విడిపోతుంటే జూనియర్ల సైతం వారు బాధను వ్యక్తం చేస్తూనే విద్యార్థులందరూ ఆనందంగా గడిపారు. విద్యార్థుల ఆటపాటలతో సందడి చేశారు. జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డి వెంకటేశ్వర్లు, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ సుభాషిణి, డాక్టర్ అమీర్, డాక్టర్ మహేష్, తిలక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసైనికులకు భరోసా కల్పించడమే ధ్యేయం

## జనసేన పార్టీ యువ నాయకులు కామిశెట్టి సాయిబాబు



బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్): క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపినీతో పాటు,అధ్యక్షులు పవన్ కళ్యాణ్ లెటర్ ద్వారా పంపించిన ప్రత్యేక సందేశ పత్రాన్ని ప్రతి ఒక్క జనసైనికుడికి, వీరమహిళలకు గౌరవంగా అందచేయటం జరుగుతుంది,జన సైనికులకు, వీర మహిళలకు భరోసాని కల్పించడమే జనసేన



అధినేత పవన్ కళ్యాణ్ ధ్యేయమని జనసేన పార్టీ యువ నాయకులు కామిశెట్టి సాయిబాబు బాపట్ల పట్టణంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వంతో పాటు ప్రమాద, జీవిత బీమా పొందవచ్చు అన్నారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. భారతదేశంలోనే ఎటువంటి రాజకీయ పార్టీ ఈ కార్యక్రమాన్ని ఇప్పటి వరకు తలపెట్టలేదన్నారు. కార్యకర్తకు, కార్యకర్త కుటుంబానికి అండగా ఉండటం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తారని, అటువంటి కార్యకర్తకు ప్రమాదవశాత్తు జరగరానిది జరిగితే పవన్ కళ్యాణ్ రూపొందించిన ఈ క్రియాశీలక సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ పొందుపరచడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం సభ్యత్వం కేవలం వందల్లో మాత్రమే ఉందని, రెండో సంవత్సరం అది వేలల్లోకి చేరిందని, మూడో సంవత్సరం లక్షల్లోకి వచ్చిందని, ఈ ఏడాది పది లక్షల పైచిలుకు క్రియాశీలక సభ్యత్వ నమోదు సంకల్పంతో ముందుకు వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం సభ్యత్వాలు తీసుకున్న వారికి జనసేన సభ్యత్వం కార్డు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి రంగ

## విగ్రహాన్ని ఆవిష్కరించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): మండలంలోని కామయ్యపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన వంగవీటి మోహన్ రంగ విగ్రహాన్ని శనివారం పోలవరం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. మోహన్ రంగ సేవలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని తెలిపారు. రంగా ఒక్క కాపు సామిజిక వర్గానికే నాయకుడు కాదని సమాజంలో అన్ని కులాల గురించి పోరాడిన నాయకుడని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



కామయ్యపాలెం లో వంగవీటి మోహన్ రంగ విగ్రహా ఆవిష్కరణ ని రాజకీయం చేయడానికి కొన్ని దుష్ట శక్తులు చూసాయని అటువంటి వారికి కాలమే సమాధానం చెబుతొందన్నారు. రంగ వంటి మహనీయులకు రాజకీయ రంగులు పులవద్దని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము, సీనియర్ నాయకులు కరాటం ఉమ, బండారు సాయి, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# హంద్రీనీవా జిల్లాలో సాగునీరు అందించడానికి కాల్వ శ్రీనివాసులు శివరాం రెడ్డిలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్




గుంతకల్లు ప్రతినిధి - రామాంజనేయులు, మే 25 (శుభోదయం న్యూస్): హంద్రీనీవా జలాలను అనంతపూర్ జిల్లాలో రైతుల ప్రయోజనార్థం సాగు నీటిని మళ్లించేందుకు రాయదుర్గం ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు వైసీపీ నాయకుడు వై శ్రీ రామ్ రెడ్డిలు కృషి చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్ సూచించారు శనివారం సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు మా పార్టీ సాధించిందని వైఎస్ఆర్సిపి నేత శివరాంరెడ్డి మరో ప్రక్క టిడిపి నేత కాల్వ శ్రీనివాసులు లేదు లేదు హంద్రీనీవాను మా పార్టీనే సాధించిందని ఒకరినొకరు సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకోవడం జరిగింది. వీరిద్దరూ హంద్రీనీవా కాలువ లోని కృష్ణా జలాలను ఉమ్మడి అనంతపురం జిల్లాలో పిల్ల కాలువలు ద్వారా (డిస్ట్రిబ్యూటరీలు) సాగునీరు సాధించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఒక సమైక్య ఉద్యమానికి కలిసి రావాలని కోరుచున్నాము. కానీ ఇంతవరకు ఆంధ్రునివా కాలువ ఉద్దేశం నెరవేరలేదు. హంద్రీనీవా కాలువ ఉద్దేశం ఏమిటంటే? దుర్భిక్ష ప్రాంతాలలో అతి తక్కువ వర్షపాతం వచ్చే ప్రాంతాలలో హంద్రీనీవా కాలువను తవ్వి దాని ద్వారా కృష్ణ జిల్లాలు కర్నూలు, అనంతపురం, చిత్తూరు, జిల్లాలలో ఆరు లక్షల ఎకరాలకు తాగునీరు అందించాలని ప్రధాన ఉద్దేశం. కానీ ఇంతవరకు హంద్రీనీవా కాలువ పూర్తిస్థాయిలో సఫలం కాలేదు. అందుకోసమని ఉమ్మడి అనంతపురం జిల్లాలో మూడు లక్షల 50 వేల ఎకరాలకు పంట పొలాలకు సాగు నీరు అందించాలి. దానికి సంబంధించిన డిస్ట్రిబ్యూటర్ల ల పని ప్రభుత్వాలు మొదలు పెట్టాలి. కానీ ఇంతవరకు ఎక్కడ కూడా మొదలుకాలేదు. అందుకోసం ప్రభుత్వం మీద ఒత్తిడి పెట్టడానికి ఒక సమైక్య ఉద్యమానికి కాలువ శ్రీనివాసులు శివరాంరెడ్డి సమైక్య ఉద్యమాన్ని కలిసి రావాలని పిలునిస్తున్నాం. అప్పుడే హంద్రీనీవా కాలువ పూర్తి స్థాయిలో సాఫల్యం అవుతుంది. హంద్రీనీవా కాలువలొ కృష్ణ జలాలు ప్రవహించడం చూస్తున్నాము. అరకొర చెరువులకు నీళ్లు ఇస్తున్నది చూస్తున్నాం .గానీ పంటపొలాలకు నీళ్ళు ఇచ్చే దాఖలు ఎక్కడ లేవు. కాలువ వచ్చి 15 సంవత్సరాలు అవుతుంది. కానీ కాలువ ప్రధాన ఉద్దేశ్యం నెరవేరలేదు. పంట పొలాలకు నీళ్లు ఇచ్చే పనులు కాంగ్రెస్, వైఎస్సార్సీపి, తెలుగుదేశం, ఏ ప్రభుత్వాలు గానీ ఇంత వరకు చేపట్టలేదు. అందుకోసమే ప్రభుత్వం మీద ఒత్తడి తీసుకుని రావడానికి రాజకీయలకు అతీతంగా వైసీపీ, టిడిపి ,సిపిఐ ,సీపీఎం, జనసేన, కాంగ్రెస్ పార్టీ లు, రాజకీయాలకు అతీతంగా ఒక ఉద్యమాన్ని నిర్వహించాలీ నిర్వహించక పోతే ప్రభుత్వాలు స్పందించవు. అదేవిధంగా దుర్భిక్ష ప్రాంతాల పంట పొలాలకు సాగునీరు సాధించడానికి ఒక విశాల ప్రాతిపదిక పైన సమైక్య ఉద్యమం అవసరం ఉంది. హంద్రీనీవా కాలువ వెడల్పు చేసినంత మాత్రాన ఎక్కువ నీళ్లు వస్తుంది. ఆ ఎక్కువ నీళ్లు వచ్చేదాన్ని చూసి సంతోషమే గాని,మ రోపక్క బాద కూడ కలుగుతుంది.3 వేల 850 క్యూసెక్కుల నీరు కాలువ లో ప్రవహిస్తుంటే అనంతపురం జిల్లాలో లక్ష 18 ఎకరాలకు నీళ్లు రావడం లేదు. అదేవిధంగా సత్యసాయి జిల్లాలో రెండు లక్షల 32000 ఎకరాలకు నీళ్లు రావడం లేదు. మరోపక్క కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలంలో 114 చెరువులకు నీళ్లు ఇవ్వడంలేదు. దానితోపాటు భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు కూడా నీళ్లు మళ్లించడం లేదు. ఇవన్నీ కూడా సాధించాలంటే ఒక సమైక్య ఉద్యమం అవసరమైంది. ప్రభుత్వంకు 12 ,15 సంవత్సరాల నుండి కాలువను ప్రవహింపజేసి అర కొరా చెరువులకు నీళ్లు ఇవ్వడం తప్ప పంట పొలాలకు నీళ్లు ఇవ్వరా? పంట పొలాలకు నీళ్లు ఇచ్చేదానికి ఈ యొక్క డిస్ట్రిబ్యూటర్ పనులు చేపట్టారా?. సత్యసాయి జిల్లాల్లో కాంక్రీట్ పనులు చేస్తున్నారు. ఇక్కడ ఏమాత్రం కాలువ వెడల్పు చేయడం లేదు. గత ప్రభుత్వం ఏమో 6వేల క్యూసెక్కులకు1 కాలువ, 4వేల క్యూసెక్కులకు మరొక కాలువ, మొత్తం పదివేల క్యూసెక్కులకు జీడిపల్లి వరకు ప్రతిపాదన చేశాము. డిపిఆర్ కూడా తయారు చేసినాము. అని గత ప్రభుత్వం చెబితే, ఈ ప్రభుత్వం ఏమో 3,850 క్యూసెక్కులు ప్రవహించే కాలువను వెడల్పు చేశాము. అది కూడా ఒక రకంగా సంతోషాల్సిన విషయం అయినా కూడా పంట పొలాలకు నీళ్లు ఇచ్చే విషయం మాట్లాడటం లేదు. అదేవిధంగా తుంగభద్ర నీళ్లు కూడా కోల్పోయినటువంటి ఆలూరు బ్రాంచ్ కెనాల్ కి, ఆ ఆయకట్టు స్థిరీకరించడానికి నీళ్లు ఇవ్వడం లేదు. గుత్తి సబ్ బ్రాంచ్ కెనాల్ ద్వారా 16 వేల ఎకరాలకు తుంగభద్ర నీళ్ళు కోల్పోయిన దానికి ఆ ఆయకట్టు స్థిరీకిరించడానికి కూడా నీరు ఇవ్వడం లేదు. మరి ఇవన్నీ సాధించాలంటే జిల్లాలో అతి తక్కువ వర్షపాతం వచ్చే ప్రాంతంలో ఒక సమైక్య ఉద్యమం అవసరముంది అందుకోసమే సవాళ్లు, ప్రతి సవాళ్లు, మానుకొని అందరూ చేయి చేయి కలిపి ఒక సమైక్య ఉద్యమం చేపట్టి అనంతపురం సత్యసాయి జిల్లాల ప్రజలకు నీళ్లు అందించే దానికి కృష్ణా జలాలు పంట పొలాలకు తరలించడానికి శ్రీకారం చుట్టాలని అందరూ కలిసి ఉద్యమం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మనవి చేస్తుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవిందు నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేశ్ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్షులు ప్రసాద్ పాల్గొనడం జరిగింది.

## మధుసూదన్ కు మాజీ ఎమ్మెల్యే నివాళి



తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం) : మండలంలోని కొమ్మనగుంట గ్రామ మాజీ సర్పంచ్ పార్వతమ్మ కుమారుడు డాక్టర్ మధుసూదన్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పార్థివ దేహానికి శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు, మాజీ శాసనసభ్యులతో పాటు అంజూరు తారక శ్రీనివాసులు, తొట్టంబేడు మండల ఎంపీపీ ఉన్నాం నిర్మల, స్వర్ణ మూర్తి,సాధన మున్న రాయల్ , మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్ ,కంటా ఉదయ్ కుమార్,మొగరాల గణేష్ , కొల్లూరు హరినాథ్ నాయుడు, వెంకటేశ్వర్లు,గఫూర్,వేలూరు రమేష్, విజయ్ కుమార్ రెడ్డి,తదితరులు సంతాపం తెలియజేశారు.

## మాజీ కౌన్సిలర్

## భర్త వడివేలుకు ఎమ్మెల్యే నివాళులు



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ సుప్రజ భర్త సెంజిగరం వడివేలు అనారోగ్యంతో మృతి చెందారు, వారి భౌతిక కాయానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, బొజ్జల రిషితా రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు, వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు, కార్యక్రమంలో తొట్టంబేడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మునిరాజా నాయుడు, చెంచయ్య నాయుడు, బాలాజీ రెడ్డి, వంకాయల సిద్దులయ్య, వినయ్, బుజ్జి సంతాపం తెలియజేశారు.

## జుంలేషా పీర్ ను దర్శించుకున్న ఎస్పీ శ్రీనివాస్



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) :స్వర్ణముఖి నది వద్ద వెలసి ఉన్న హజ్రత్ జుంలేషా పీర్ దర్గాను శనివారం రెడ్ శాండిల్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ దర్శించుకున్నారు, ఆయనను దర్గా నిర్వాహకులు బాబా ఫరీద్ ,కమిటీ ప్రెసిడెంట్ వి. నాగేశ్వరరావు స్వాగతం పలికి బాబా దర్శన ఏర్పాట్లు చేశారు,అనంతరం ఎస్పీ శ్రీనివాస్ బాబాకు శేష వస్త్రాన్ని బహుకరించారుఅనంతరం ఎస్పీకి ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి బాబా శేష వస్త్రంతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హజ్రత్ జుంలేషా పీర్ దర్గాను సందర్శించడం సంతోషంగా ఉందని అన్నారు, ఈ దర్గా నందు కమిటీ సభ్యులు కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండడం భారత సమైక్యతకు అద్దం పట్టినట్లు ఉందని ఆనందం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలోమహమ్మద్ అన్సర్, బావజాన్, రహీం ఖాన్, యాకూబ్, మసీదు మత గురువు సాజిదుల్ ఖాదరి పాల్గొన్నారు.

## గిరిజన రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా యం సుబ్బయ్య



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) :ఆంధ్రప్రదేశ్ గిరిజన అడ్వైసర్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా శ్రీకాళహస్తికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు యం.సుబ్బయ్యను ఏపీ ప్రభుత్వం నియమించడంతో జీవోను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అందజేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుబ్బయ్యను ఘనంగా సత్కరించి అభినందించారు,గిరిజనుల సంక్షేమానికి,ప్రభుత్వం నుంచి గిరిజలకు వస్తున్న పథకాలను వారికి అందే విధంగా అధికారులతో కలిసి%అ%పనిచేయాలని కోరారు, నియోజకవర్గంలోని గిరిజన కళాశాలలను, గిరిజనుల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. యం.సుబ్బయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ట్రైబ్స్ అడ్వైసరీ కౌన్సిల్ మెంబర్ గా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజనుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ,రాష్ట్రంలో ఉన్న గిరిజనుల పరిస్థితులను వారి కష్టాలను,వారికి కావాల్సిన సౌకర్యాలను ,సేకరించి వాటిని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి, గిరిజనులకు ప్రభుత్వం మరింత సహాయ సహకారలను అందించేవిధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

## వెలగని వీధి దీపాలు.. పట్టించుకోని అధికారులు



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : శ్రీకాళహస్తి పట్టణం కుందేటి వారి వీధిలో గత కొన్ని రోజులుగా విద్యుత్ విధి దీపాలు వెలగడం లేదు, వీధి దీపాలు వెలుగక పోవడంతో రాత్రి సమయంలో బయటకు రావాలంటే భయంగా ఉందని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో పాముల బెడద ఎక్కువగా ఉంటుందని, చిన్నపిల్లలు, పెద్దలు బయటికి రావాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు, విది దీపాలు వెలిగేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# లిక్కర్ కేసులో నెక్స్ట్ జగన్‌ను ఇరికిస్తారు..

## పేర్ని నాని కీలక వ్యాఖ్యలు..!



**అమరావతి,:** పోలీసు వేధింపులకు దేశంలోనే నిలువుటద్దంలా ఏపీ నిలుస్తుందని.. కస్టోడియల్ టార్చర్ కి ఏపీ పోలీస్ స్టేషన్ లు వేదికలుగా మారిపోతున్నాయని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.. గతంలో సోనియాతో కలసి జగన్ ను 16 నెలలు జైలులో ఉంచేందుకు కుట్రలు చేశారని ఆరోపించారు.. లిక్కర్ కేసులో బెయిలుపై బయట తిరుగుతున్న చంద్రబాబు.. లేని లిక్కర్ కేసు సృష్టించారని విమర్శించారు. లిక్కర్ కేసులో మొదట విజయసాయిరెడ్డిని లైన్ లోకి తెచ్చారు.. ఆయన పార్టీ నుంచి బయటకు వెళ్ళటంతో కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెచ్చారు.. ఆ తర్వాత జగన్ పేరు తెస్తారని మాజీ మంత్రి ఆరోపించారు.. ఇసుమంత కూడా బిడియపడకుండా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు.. మరొకరు డబ్బు మొత్తం ఫారిన్ వెళ్ళిపోయాయి అని చెప్తారు.. ఆ తర్వాత ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అంటారు.. ఇప్పుడేమో మిథున్ రెడ్డి అంటున్నారని వ్యాఖ్యానించారు.. రోజుకో కథ వండి వారుస్తున్నారని లక్షల కోట్ల పేజీల మెమరీ డిలీట్ చేశారని పేపర్లలో రాస్తారని.. జగన్ అరెస్ట్ నుంచి మొదలు పెట్టి కిందకు వస్తారన్నారు. బట్ట కాల్చి ఎదుటి వారిపై వేసే రాజకీయం చేస్తున్నారని పేర్ని నాని పేర్కొన్నారు. "చంద్రబాబు అరెస్ట్ అయ్యాడు.. జగన్‌ను కూడా అరెస్ట్ చేయాలి.. చంద్రబాబు పోలీసులకు ధైర్యం చెప్పారని ఓసారి చెప్తారు.. పేపర్ లో వార్త రాస్తే పరిగెత్తుకుంటూ వెళ్ళిపోయిన రెడ్ బుక్ రాజ్యాంగకర్త.. పీఎస్ఆర్ ఆంజనేయులు పక్కగా విధి నిర్వహణ చేశాను అని నమ్మాడు కాబట్టే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు.. జైలులో కూడా ఆయన చంద్రబాబుకు నిత్య పూజలు చేసుకునే వ్యక్తి అని జైలు అధికారులే చెప్పుకుంటున్నారు.. అరెస్ట్ అప్పుడే అన్నీ వెతుకున్నారు కదా.. మళ్ళీ ఇప్పుడు ఎందుకు సోదాలు.. రాజ్యమే ప్రజలను హింసిస్తే ప్రజల ఆగ్రహంలో కొట్టుకుపోతారు.. ఏపీలో తల్లికివందనం జరుగుతుందని ఢిల్లీ మీడియాకు చెబుతున్న చంద్రబాబు.. ఏపీలో ఒక్క ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కూడా ప్రారంభించలేదు." అని విమర్శించారు. సొంత పార్టీ నేతలే ప్రజల దగ్గరకు వెళ్లలేక మదన పడుతున్నారని.. ఈ ప్రభుత్వం ఆ ముగ్గురి సంపద సృష్టి కోసం మాత్రమే అని వైసీపీ నేత పేర్ని నాని తెలిపారు.. "చంద్రబాబు ఇంటికి కాయగూరలు కావాలంటే విమానంలో వెళ్ళి తెచ్చుకుంటున్నారు.. జగన్ లాగా నేను అప్పులు చేసి పథకాలు ఇవ్వను.. నేను సంపద సృష్టించి ఇస్తానని చెప్పారు.. సంవత్సరం తిరిగే లోపు లక్షన్నర కోట్ల అప్పులు చేసిన ప్రభుత్వం.. కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి ఇంట్ కరెంట్ కోసం యూనిట్ 9 రూపాయలు వసూలు చేస్తున్నారు.." అని ఆరోపించారు.

# మంత్రి కొండా సురేఖతో మంత్రి సీతక్క భేటీ.. ఎందుకంటే.?



**హైదరాబాద్, :** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి కొండా సురేఖతో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సమావేశమయ్యారు. ఈ భేటీలో ఉమ్మడి అదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో అటవీ పరిసర గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా అటవీ శాఖ నిబంధనల వల్ల ఎదురవుతున్న ఇబ్బందులపై చర్చ జరిగింది. ఈ సమన్వయ సమావేశానికి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, అటవీశాఖ ఉన్నతాధికారులు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, ఐటిడిఎ అధికారులు హాజరయ్యారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేలు మా దృష్టికి తీసుకువస్తున్నారని, ప్రజల తరఫున ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపించాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. అటవీ గ్రామాల్లో కనీస వసతులైన రోడ్లు, ఆస్పత్రులు, పాఠశాలలు, తాగునీరు, కరెంటు లైన్లు ఏర్పాటు చేయడానికి అటవీశాఖ సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. అడవుల్లోని చట్టాలను చూపించి అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడకూడదు. సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలి, గ్రామాల్లో కాకుండా అని సూచించారు మంత్రి సీతక్క. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితుల మేరకు అనుమతులు ఇవ్వకుండా, ఫైళ్లను తేడాలు చూపుతూ పెండింగ్‌లో వేయడం అభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అడవిలో నివసించే ఆదివాసీలకు తునికాకు, అడవి పండ్ల సేకరణపై అటవీ చట్టం హక్కు ఇస్తున్నప్పటికీ, అధికారులు అడుగడుగునా వారిని ఇబ్బందుల పాలు చేస్తున్నారని విమర్శించారు. అటవీ పరిరక్షణతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా సజావుగా సాగాలన్నారు మంత్రి సీతక్క. ఈ రెండింటికీ సమన్వయం అవసరం. అవసరమైతే చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ ద్వారా అనుమతులు తెప్పించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ సమావేశం ద్వారా అటవీ గ్రామాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే దిశగా ప్రభుత్వ ప్రయత్నాలు ముమ్మరమవుతున్నాయని, అన్ని శాఖల మధ్య సమన్వయంతో సమస్యలకు శాశ్వత పరిష్కారాలు కనుగొననున్నట్లు వెల్లడించారు.

# ఢిల్లీకి ఉరుములతో కూడిన భారీ వర్ష సూచన



**న్యూఢిల్లీ,:** దేశ రాజధాని ఢిల్లీకి కేంద్ర వాతావరణ శాఖ ఉరుములతో కూడిన భారీ వర్ష సూచన చేసింది. ముందస్తు రుతుపవనాల రాక కారణంగా ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ మేరకు ఐఎండీ వార్నింగ్ ఇచ్చింది. ఆది, సోమవారాల్లో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఆకాశం మేఘావృతం అయి ఉంటుందని.. ఉరుములు, తుఫానులు వచ్చే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఢిల్లీ పరిసర ప్రాంతాలలో గంటకు 76 కి.మీ వేగంతో గాలులు వీచడంతో పాటు బలమైన దుమ్ము తుఫాను వీచే అవకాశం ఉంది. ప్రస్తుతం ఢిల్లీ ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ ఏడాది ముందుగానే రుతుపవనాలు వచ్చేశాయి. శనివారం మధ్యాహ్నం నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండు రోజుల్లో రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 16 ఏళ్ల తర్వాత తొలిసారిగా రుతుపవనాలు కేరళను తాకాయని ఐఎండీ తెలిపింది. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు ఐఎండీ పేర్కొంది. వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు. ఇక రోహిణి కార్తె మే 25న(ఆదివారం) రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. తీవ్ర ఉష్ణోగ్రతతో బండరాళ్లు కూడా పగిలిపోతాయంటారు. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలిసారిగా 1918 మే 11న రుతుపవనాలు ప్రవేశించిన రికార్డ్ ఉంది. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా వచ్చిన రికార్డు ఉంది. 1972లో జూన్ 18న రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. గత 25 సంవత్సరాల్లో అత్యంత ఆలస్యంగా రుతుపవనాలు 2016లో వచ్చాయి. జూన్ 9న రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. ఇదిలా ఉంటే రుతుపవనాల రాకతో మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ వర్షాలు మరియు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# శ్వేతసౌధంలో మళ్లీ 'పంచాయితీ'



అతిథుల్ని పిలిచి బహిరంగంగా వాగ్యుద్ధానికి దిగటం ఏ రకంగా దౌత్యనీతి అవుతుందో, దాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎక్కడ నేర్చారో ఎవరికీ తెలియదు. కానీ ఆయన దాన్ని కొనసాగించదల్చుకున్నారని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంఫోసాతో వైట్‌హౌస్‌లో తాజాగా సాగిన జగడం నిరూపిస్తోంది. మొన్న ఫిబ్రవరిలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ట్రంప్ ఇదే మాదిరి తగువు పెట్టుకున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న దురాక్రమణ యుద్ధంలో తప్పంతా ఉక్రెయిన్‌దే అన్నట్టు తేల్చి, దాన్ని వెంటనే నిలిపేయాలని ఒత్తిడి తెచ్చారు. అడుగడుగునా అవమానిస్తూ మాట్లాడారు. మళ్లీ మూణ్ణెల్లకు అదే వైట్‌హౌస్‌లో ట్రంప్ ఆ డ్రామాకే తెరతీశారు. నిజానికి ఇరు దేశాల అధినేతలు కలుసుకుని చర్చించినాక వారిద్దరూ కలిసి మాట్లాడే మీడియా సంయుక్త సమావేశం లాంఛనప్రాయమైనది. నాలుగు గోడలమధ్యా నిర్మొహమాటంగా మాట్లాడుకున్నా, వాదులాడుకున్నా... మీడియా సమావేశంలో పరస్పరం ప్రశంసించుకోవటాలు, రెండు దేశాల మధ్యా కుదిరిన ఒప్పందాల విశిష్టతను అతిగా చూపించుకోవటాలు జరిగిపోతాయి. ఇందువల్లరెండు దేశాల్లోనూ అధినేతలకు ప్రశంసలు దక్కుతాయి. కానీ ఇలాంటివి ట్రంప్‌కు పట్టవు. ప్రపంచానికి తాను మకుటంలేని మహారాజునని, ఎవరినైనా ఏమైనా అనగలనని అమెరికా శ్వేతజాతి ఓటరు మహాశయులకు ఆయన చెప్పదల్చుకున్నారు. అందుకే అతిథులుగా వచ్చిన అధినేతలను కెమెరాల ముందు ఇష్టానుసారం మాట్లాడటం అల వాటు చేసుకున్నారు. పోనీ ఆయన నిలదీస్తున్న అంశాలు గొప్పవేమీ కాదు. వాటిల్లో చాలామటుకు నకిలీవీ... నిరాధారమైనవీ. సామాజిక మాధ్యమాల్లో ఎవరెవరో పెట్టే తప్పుడు పోస్టింగులే వాటికి ఆధారం. ఉక్రెయిన్‌లో దేశాధినేతను మార్చి, ఆయన ద్వారా రష్యాను చీకాకుపెట్టి చివరకు అది రెచ్చిపోయి దాడిచేసే స్థితి కల్పించింది అమెరికాయే. అటు తర్వాత రష్యాను ప్రపంచంలో ఏకాకిని చేయటానికి ప్రయత్నించి, ఉక్రెయిన్‌కు పెద్దయెత్తున ఆయుధాలు అమ్ముకున్నది అమెరికాయే. నాటో దేశాలను సైతం ఈ రొంపిలోకి దించింది కూడా ఆ దేశమే. జో బైడెన్ హయాంలో ఇవన్నీ జరిగినట్టు తెలిసినా, ట్రంప్ ఏమీ తెలియనట్టు నటించారు. ఉక్రెయిన్‌నే వేలెత్తి చూపారు. ఇప్పుడు రాంఫోసాతో సైతం అదే తరహాలో వ్యవహారం నడిపారు. దక్షిణాఫ్రికాలో శ్వేతజాతీయుల ఊచకోత సాగుతున్నదనీ, వాటిల్లో చాలాభాగం బయటకు రావటం లేదనీ ట్రంప్ వాదించారు. ఒకప్పటి శ్వేతజాతి పాలనలో నల్లజాతీయులపై అఘాయిత్యాలు జరిగాయని ఒప్పుకుంటూనే ఇప్పుడు నల్లజాతి పాలనలో శ్వేతజాతీయుల్ని ఆ మాదిరేహింసిస్తున్నారని చెప్పుకొచ్చారు. మీ వద్ద ఆధారాలున్నాయా అని రాంఫోసా అడిగితే, లేవని అంగీ కరిస్తూనే ట్రంప్ ఒక వీడియో ప్రదర్శించారు. అందులో నల్లజాతి వామపక్ష నాయకుడు జూలియస్ మలేమా 'శ్వేతజాతి ఆఫ్రికన్లను హతమార్చండ'ంటూ నినాదాలిస్తున్న దృశ్యాలు కనబడ్డాయి. మొత్తం గంటసేపు జరిగిన ఈ మీడియా సమావేశంలో రాంఫోసా ఎక్కడా ఆవేశానికి పోకుండాఎంతో సంయమనంతో ట్రంప్‌కు జవాబిచ్చే ప్రయత్నం చేశారు. నిజానికి దక్షిణాఫ్రికాలో ఇప్పటికీ నాలుగింట మూడొంతుల వ్యవసాయ భూములు 8 శాతంకన్నా తక్కువ జనాభాగల శ్వేతజాతీయుల చేతుల్లో వున్నాయి. జనాభాలో 80 శాతంగా వున్న నల్లజాతీయులకు వ్యవసాయ భూముల్లో వాటా కేవలం 4 శాతం మాత్రమే. కానీ ట్రంప్ మాత్రం దక్షిణాఫ్రికా ప్రభుత్వం శ్వేతజాతీయుల భూముల్ని గుంజుకుని వాటిని నల్లజాతీయులకు పంచు తున్నదని ఆరోపించారు. శ్వేతజాతి దురహంకార పాలనలో నల్లజాతీయుల నుంచి అక్రమంగా చేజిక్కించుకున్న భూములు వెనక్కిప్పించాలని స్థానికులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నా అక్కడి ప్రభుత్వం అంగీకరించటం లేదు. దానికి బదులు స్వచ్ఛందంగా అమ్మటానికి సిద్ధపడే శ్వేత జాతీయులకు పలు రాయితీలిస్తున్నది. శ్వేతజాతి రైతుల ఊచకోత సాగుతున్నదన్న ట్రంప్ వాదన కూడా పూర్తి అబద్ధం. నేరాల రేటు చూస్తే ప్రపంచంలోనే దక్షిణాఫ్రికా ముందుంది. అక్కడ సగటున రోజుకు 72 హత్యలు జరుగుతాయి. ఆరుకోట్ల జనాభాగల ఆ దేశంలో హతుల్లో అత్యధికులు నల్లజాతీయులు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం నిరుడు 26,232 మంది హత్యకు గురైతే అందులో కేవలం 8 మంది మాత్రమే శ్వేతజాతి రైతులు. వాస్తవాలు ఇవికాగా ట్రంప్ వైట్‌హౌస్ వేదికగా ఒక దేశాధినేతపై ప్రపంచమంతా చూస్తుండగా దబాయించటం ఎంత దారుణం! నిజానికి రెండు దేశాలూ చర్చించి పరిష్కరించుకోవాల్సినవి చాలావున్నాయి. శ్వేతజాతి రైతుల ఊచకోత ప్రచారాన్ని నమ్మటంతో బైడెన్ హయాంలోనే నిధులు ఆపేశారు. ట్రంప్ వచ్చాక 25 శాతం సుంకాల విధింపును ప్రకటించారు. ఆ దేశంలోని సహజ వనరులపై ట్రంప్ కన్నుపడింది. వీటిపై అర్థవంతమైన చర్చలు జరగకుండానే తప్పుడు ప్రచారంపై వాదులాట సాగింది. గాజాలో ఇజ్రాయెల్ సాగిస్తున్న ఊచ కోతపై ధైర్యంగా అంతర్జాతీయ న్యాయస్థానం తలుపుతట్టింది దక్షిణాఫ్రికాయే. రాంఫోసా అదృష్టం బాగుండి ట్రంప్‌కు ఆ సంగతి గుర్తురాలేదు. లేకుంటే మరింతగా విరుచుకుపడేవారు. వర్తమాన ప్రపంచంలో పలు దేశాధినేతలు తప్పుడు సమాచారాన్నీ, వదంతుల్నీ ప్రచారంలో పెట్టి అధికారంలోకొచ్చినవారే. ఈ ఎత్తుగడలే మరోసారి అందలం ఎక్కిస్తాయని... రాజ్యాంగాన్ని సవరించి మూడోసారి అధ్యక్షుడు కావాలని కలగంటున్న ట్రంప్ విశ్వసిస్తున్నారు. ఇలాంటపుడు అమెరికాలో అడుగుపెట్టడానికీ, ట్రంప్‌తో చీవాట్లు తినటానికీ ఏ దేశాధినేతయినా ధైర్యం చేయగలరా?

# ఉత్తరాది నీటి యుద్ధాలు ఆపండి



పంజాబ్, హర్యానా రాష్ట్రాల మధ్య దశాబ్దాల నాటి నీటి వాటాల వివాదం మళ్లీ భగ్గుమంటోంది. తమ వాటానుంచి ఒక్క నీటి చుక్కయినా పొరుగు రాష్ట్రం హర్యానాకు ఇచ్చేది లేదని పంజాబ్‌లోని ఆప్ నేతృత్వంలోని భగవంత్ మాన్‌సింగ్ ప్రభుత్వం భీష్మించుకుంది. ఈ మేరకు ఇటీవల అసెంబ్లీలో కూడా తీర్మానం చేసింది. నీటి వాటా హక్కులను కాజేయడానికి బిజెపి కేంద్రం వత్తాసుతో భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డు (బిబిఎంబి) ద్వారా తన హర్యానా ప్రభుత్వంతో ప్రయత్నిస్తోందని పంజాబ్ నీటి వనరుల మంత్రి బరీందర్ కుమాల్ గోయల్ ఆరోపించారు. గత మూడు సంవత్సరాలుగా పంజాబ్‌లోని అరవై శాతం పొలాలు భాక్రా కెనాల్ నుంచి సాగు నీటిని పొందుతున్నాయని, అందువల్ల అదనంగా ఏ రాష్ట్రానికీ నీటిని కేటాయించడానికి అవకాశం లేదని తీర్మానం పేర్కొంది. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ దీనిపై అఖిల పక్షసమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు దీనికి సంఘీభావం ప్రకటించాయి. అయితే బిజెపి నేతలు గతంలో హర్యానా అదనపు నీటిని పొందగలిగిందని, దీనివల్ల ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించవచ్చని వాదిస్తున్నారు. దీనికి సమాంతరంగా హర్యానా ప్రభుత్వం కూడా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పంజాబ్ నుంచి అదనంగా నీటిని పొందడానికి ఏకగ్రీవంగా తీర్మానించింది. అదనంగా నీటిని విడుదల చేయడానికి పంజాబ్ అంగీకరించిందని హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ చెబుతున్నారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ జోక్యం చేసుకోవాలని అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ అభ్యర్థించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఆక్షేపించారు. హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలకు అదనపు నీటిని విడుదల చేస్తామని పంజాబ్ ప్రభుత్వం బహిరంగంగా ప్రకటించినప్పటికీ నిప్పుతో చెలగాటమాడుతోందని విమర్శించారు. అయితే పంజాబ్ నీటిని విడుదల చేయబోమని పట్టుబట్టి కూర్చుంటే హర్యానాకు చెందిన ఎనిమిది జిల్లాలు తీవ్ర జలసంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదు. శిర్సా, హిసార్, ఫతేబాద్, జింద్, కిథల్, కురుక్షేత్ర, చరి?దాద్రి, భివానీ జిల్లాలకు ప్రస్తుతం దాహార్తిని తీర్చడానికి తక్షణం 4931.90 కోట్ల లీటర్ల నీరు అవసరం కాగా, కేవలం 764.80 కోట్ల లీటర్ల నీరే అందుతోంది. భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డు ( బిబిఎంబి) రిజర్వాయర్ల నుంచి ఎనిమిది రోజులపాటు రోజుకు 4500 క్యూసెక్కుల నీటిని హర్యానాకు విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశించడంతో తాజాగా రెండు రాష్ట్రాల నీటి పంపకంపై ప్రతిష్టంభన ఏర్పడింది. శనివారం నాడు బిబిఎంబి సమావేశాన్ని పంజాబ్ బహిష్కరించింది. బిబిఎంబి జారీ చేసిన నోటీసుకు అసమ్మతి తెలియజేసింది. అసెంబ్లీ సమావేశాలు ముగిసేవరకు ఈ విషయమై ఆలోచించేది లేదని కరాఖండీగా చెప్పింది. వార్షిక బిబిఎంబి నీటి కేటాయింపు సైకిల్ మే 21 నుంచి ప్రారంభం కానున్న తరుణంలో ఈ వివాదం నెలకొనడం గమనార్హం. పంజాబ్ అభ్యంతరాన్ని తోసిరాజంటూ హర్యానాకు కేంద్ర హోం కార్యదర్శి గోవింద మోహన్ వత్తాసు పలకడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఏప్రిల్ 30న ఉభయ రాష్ట్రాల అధికారులు బిబిఎంబి సమావేశానికి హాజరయ్యారు. 8500 క్యూసెక్కుల నీటిని హర్యానాకు విడుదల చేయాలని బిబిఎంబి ఆదేశించింది. 1910 నాటికే సంకల్పించిన భాక్రానంగల్ నదీ ప్రాజెక్టు స్వాతంత్ర్యం వచ్చాక తొలినాళ్లలో రూపుదిద్దుకుంది. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ఈ ప్రాజెక్టును నిర్మింప చేశారు. సట్లజ్ నదిపై నిర్మించిన ఈ ప్రాజెక్టులో రెండు భాగాలున్నాయి. భాక్రా డ్యామ్ హిమాచల్‌ప్రదేశ్‌లో నిర్మాణం కాగా, పది కిలోమీటర్ల దిగువ ప్రవాహంలో పంజాబ్‌లో నంగల్ డ్యామ్ నిర్మించారు. పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌గా రాష్ట్రం విడిపోక ముందు భాక్రా నంగల్ ప్రాజెక్టు పంజాబ్ ప్రభుత్వ ప్రత్యక్ష నియంత్రణలోనే ఉండేది. అయితే మూడు రాష్ట్రాల ప్రయోజనాలను నెరవేర్చడానికి వీలుగా 1966 లో భాక్రా మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటైంది. మళ్లీ 1976లో భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డుగా పేరు మార్చుకుంది. అదనంగా మరికొన్ని ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలు ఈ బోర్డుకు అప్పగించబడ్డాయి. బియాస్ నదిపై బియాస్ సట్లజ్ లింక్ ప్రాజెక్టు (పాండో డ్యామ్), పాంగ్ డ్యామ్, ఈ రెండూ హిమాచల్‌ప్రదేశ్‌లో ఉన్నాయి. వీటి నిర్వహణ బాధ్యతలు బోర్డుకు దఖలు పడ్డాయి. ఇప్పుడు పంజాబ్, హర్యానా, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలకు నీటి కేటాయింపులో భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డుదే కీలకమైన పాత్ర. అయినా పంజాబ్, హర్యానా నీటి వాటా విషయంలో బిజెపి ప్రభుత్వ పెత్తనం వివాదాలకు దారి తీస్తోంది. పంజాబ్‌ను నచ్చచెప్పడానికి బదులు ఆదేశించడం వివాదం మరింత ముదురుతోంది. కేంద్రంలోని బిజెపి, హర్యానాలోని బిజెపి ప్రభుత్వానికి అండగా నిలుస్తోంది. భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డును అడ్డం పెట్టుకుని పంజాబ్‌పై ఒత్తిడి తెస్తోంది. హర్యానా ఇప్పటికే తనకు కేటాయించిన 104% నీటిని వాడుకుందని, పంజాబ్ పేర్కొంది. అయితే అత్యంత అవసరమైన తాగునీటిని తమకు అందించకుండా పంజాబ్ అడ్డుకుంటోందని హర్యానా వాదిస్తోంది. పహల్గాం ఉగ్రదాడి మారణకాండకు పాక్ ప్రమేయం ఉందని ప్రతీకారంగా పాకిస్తాన్‌తో సింధునదీ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకోవడమే కాక, అన్ని విధాలా పాక్‌ను టార్గెట్ చేసుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో అంతర్గతంగా నీటి వాటాల పంపకంలో వివాదాలు మరింత తీవ్రం కావడం మంచిది కాదు. అలాగే ఇందులో రాజకీయాలు ప్రేరేపించి రాష్ట్రాల మధ్య అగ్గిరాజేయడం క్షేమం కాదు. దేశంలో భాగస్వాములంతా చేతులు కలిపి తమ విభేదాలను పరిష్కరించుకోవలసిన బాధ్యత ఉంది.

# దేశద్రోహుల భరతం పట్టాలి



జ్యోతి మల్హోత్రా పేరు ఇప్పుడు భారతదేశం అంతటా ప్రతిధ్వనిస్తుంది. ఆకర్షణీయ రూపురేఖలతో, చక్కటి ఉచ్చారణతో, మంచి వాగ్ధాటితో ఎంతటివారినైనా ఇట్టే ఆకర్షించే శక్తిసామర్థ్యాలు గల జ్యోతి మల్హోత్రా, పర్యాటక ప్రాంతాలకు దూసుకెవెళ్లి, వార్తా విశేషాలను కవర్ చేస్తూ వాటిని వీడియోల ద్వారా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేస్తూ వీక్షకుల మన్ననలు పొందిన ట్రావెల్ యూట్యూబర్‌గా పేరు పొందింది. ఆమె ఇప్పుడు అనేక ఆరోపణలతో చిక్కుల్లోపడింది. ఆమె పాకిస్తానీ నెంబరు 1 గూఢచారిణి అని కొందరు అంటున్నారు. ఈ విషయం తెలిసిందే తడవుగా అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్ సైనిక ఇంటలిజెన్స్ వర్గాల పరిశోధనా సంస్థలు అనేక విషయాలతోపాటు యూట్యూబర్ల కార్యకలాపాలపై కూడా విచారణ చేశాయి. ఈ సందర్భంగా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా దేశద్రోహ కుట్రల ఆనువాళ్ళ చరిత్ర బయటపడినట్లు తెలుస్తోంది. మనదేశంలో బతుకుతూ తన ట్రావెలర్ యూట్యూబర్ వృత్తిలో భాగంగా అనేక ఆకర్షణీయమైన, కీలకమైన ప్రదేశాలను పర్యటిస్తూ, ముఖ్యమైన కట్టడాల వీడియోలు తీసి పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ముఖ్య అధికారులతో సంబంధాలు పెట్టుకొని, వారితో సంప్రదింపులు జరిపి మన దేశానికి చెందిన కీలక సమాచారం అందించిందని అందులోనూ సైనిక స్థావరాల సమాచారం కూడా ఉందట. ఇందుకు ప్రతిఫలంగా భారీ మొత్తంలో లంచం అందుకుంటూ వస్తుందట. ఇప్పుడు ఈ యూట్యూబర్‌ను భద్రతా బలగాలు తగిన ఆధారాలతో అరెస్టు చేసింది. ఆమెపై ఇంటరాగేషన్ ఇంకా జరుగుతున్నది.ఇంకా సంపూర్ణ సమాచారం వెల్లడి కావాల్సి ఉంది. ఆమెకు ట్రావెల్ విత్ జో అనే పేరుగల యూట్యూబ్ ఛానల్ ఉంది. ఆమె మొదట్లో హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో సంచరించింది. తాను హర్యానా, పంజాబీని అని పరిచయం చేసుకుంది. 33 ఏండ్ల ఈ యూట్యూబర్‌కు ఇప్పటికే 3 లక్షల 85 వేలకు పైగా ఖాతాదార్లు ఉన్నారు. ఆమె పర్యాటక వీడియోలకు ప్రజాదరణ దక్కింది. ఫలితంగా ఆమెలో తక్కువ సమయంలో అధిక ధనం, ఆస్తులు సంపాదించుకోవాలి అనే కోరిక పెరిగింది. దీనితో ఆమె తన వృత్తి ధర్మాన్ని వదిలిపెట్టి దేశంలో కీలక ప్రదేశాలు, కట్టడాలను వీడియోలు తీసి మన శత్రుదేశం పాకిస్తాన్ ఏజెంట్లుకు చేర వేసిందట. ఈ క్రమంలో పలు దేశాలను స్పెషల్ క్లాస్ విమానాల్లో పర్యటించింది. అమెరికా, చైనా, పాకిస్థాన్ వంటి పలు దేశాల్లోని విలాసవంతమైన హోటళ్లలో ఉంటూ అక్కడ ఉన్న సీక్రెట్ స్థలాలు పర్యటించింది. ఆమె అందం, చురుకుదనం అన్నింటిని చూసి పాక్ సమాచార అధికారులు ఆమెను తమ ఏజెంటుగా వాడుకున్నారని పోలీసులు తెలిపారు. ఆమె తెగువతనం చివరికి ఆమెను ఏజెంటుగా చేసిందని కేసు దర్యాప్తులో ఉన్న ఎస్పి శశాంక్ కుమార్ సావన్ తెలిపారు. ఆమెకు ఉన్నత స్థాయిలో కనెక్షన్లు లేవని, రహస్య సమాచారం తెలిపే సరైన వనరులుకాని, వ్యక్తుల పరిచయాలు కాని లేనని పాక్ రహస్య గూఢచార సంస్థల అధికారులకు కూడా తెలుసు. అయితే ఆమెకున్న చొరవతో ఈ దిశలో ఆమెను తమ కీలక పాత్రధారిగా చేసుకోవచ్చునని నిర్ధారించుకుని ఆమెను రంగంలోకి దింపినట్లు తెలిసింది. పాకిస్తానీ అధికారులను ఏ విధంగా కలిశారనేది కీలక విషయం అయింది. ఆ దిశగా పరిశోధన సాగుతోంది. ఆపరేషన్ సిందూర్ తరువాత న్యూఢిల్లీలోని పాక్ హైకమిషనర్ కార్యాలయంలో ఆమె పాక్ అధికారి డానిష్ను కలిసింది. అంతకు ముందు ఆమె పలు సార్లు పాకిస్తాన్‌కు వెళ్లిరావడం, చివరికి పహల్గాం ఉగ్రదాడికి ముందు కూడా ఆమె అక్కడ ఓ అతిథి గృహంలో మకాం వేసి ఉండటం వంటి విషయాలను ఇప్పుడు మన ఇంటలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఆమెకు చెందిన పలు ఫోన్లు, యూట్యాబ్లు, ల్యాప్ ట్యాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్‌లలో మారు పేర్లతో పాకిస్తాన్ రాయబార కార్యాలయం సిబ్బంది పేర్లు ఉన్నాయట. గత ఏడాది మార్చిలో ఆమె పాకిస్తాన్‌కు వెళ్లి వచ్చింది. పైగా పర్యాటకం మునుగులో ఓ వీడియో వెలువరించింది. అప్పట్లో ఆమె పాకిస్తాన్ పర్యటనలో భాగంగా తీసిన వీడియోలో ఆమె పాకిస్తాన్‌ను అదే పనిగా కొనియాడిందని భద్రతా అధికారులు గుర్తించారు. పాకిస్తాన్‌లో పర్యటించినప్పుడు. ఆమె 2023లో పది రోజుల పాటు పార్టీలు, విందులు, వినోదాలతో విలాసవంతంగా గడిపిందిట. అక్కడ ఆమె బస పర్యటనల బాధ్యతను అక్కడి కీలక వ్యక్తి అలీ ఆహవాన్ చూశారని వెల్లడైంది. దేశంలోని పలు ప్రాంతాలు ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్‌లో కూడా ఆమె యూట్యూబర్‌గా పర్యటించినట్లు కొందరు ప్రముఖులతో పరిచయాలు పెంచుకున్నట్లు వెల్లడైంది. దేశంలో ఇప్పటికీ దాదాపు డజన్ కు పైగా రహస్య ఏజెంట్లు వివిధ ప్రాంతాలలో పట్టుబడ్డారు. పాకిస్తాన్ కు కీలక సైనిక రహస్య సమాచారం చేరవేతల అభియోగాలతో ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో పట్టుబడ్డ వారిలో ట్రావెటర్ యూట్యూబర్ జ్యోతి, ఇతరులు అనేకులు ఇప్పటివరకూ అరెస్టు అయ్యారు. వారిపై ఇంటరాగేషన్ జరుగుతుంది. పాకిస్థాన్ ఇరుగు పొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలకు చెందిన వారే ఈ పట్టుబడ్డవారిలో ఉన్నారని అధికారిక ప్రకటనలతో వెల్లడైంది. పహల్గాం ఉగ్రదాడి, తరువాత ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో ఈ పాకిస్తాన్ ఏజెంట్లను అరెస్టు చేశారు. పంజాబ్ నుంచి ఆరుగురు, హర్యానా నుంచి ఐదుగురు,యుపి నుంచి ఒక్కరు ఇప్పటి వరకు పట్టుబడ్డారు. అన్వేషణ కొనసాగుతున్నది. అనేక రహస్య సమాచారం వెల్లడి కావల్సి ఉంది.